VISALANDHARA Phone 6376

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 334] విజయవాడ 27—2—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

కమ్యూనిస్టుపార్టీ వ్యవహారాలలో సాంస్కృతిక విప్లవ కమిటీ జోక్యం కూడదని హెచ్చరిక

టోక్యో, ఫిబ్రవరి 26

పార్టీ వ్యవహారాల్లో జోక్యం కల్పించుకొనే హక్కు సాంస్కృతిక విప్లవ కమిటికి లేదని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటి హెచ్చరించినట్లు జపాన్ పత్రికల కథనం.

ఐక్యసంఘటననాయకుడుముఖర్జీకి బెంగాల్ గవర్నరుఆహ్వానం

కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై నేడే గవర్నరుతో ప్రజా ఐక్య సంఘటన నాయకుని చర్చలు

ప్రజాతంత్ర పక్షాలన్నీ ఐక్యంగావాలన్న బెంగాల్ ప్రజల ఆదేశాన్ని శిరసావహిస్తామని సంయుక్త ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 26

వామపక్ష ప్రజా ఐక్యసంఘటనలో భాగమైన బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయ్ ముఖర్జీని రాష్ట్రంలో ప్రభుత్వం యేర్పాటు గురించి సంప్రతింపుల కోసం రేపు ఉదయం తమను కలుసు కోవలసిందిగా రాష్ట్ర గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు నేడు ఆహ్వానించారు.

బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ నాయకత్వాన రాష్ట్రంలో వామపక్ష ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ 10 వామపక్ష ప్రతిపక్ష పార్టీలు బెంగాల్ రాష్ట్ర గవర్నర్‌కు సమిష్టిగా లేఖ వ్రాశాయి.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడుకు వ్రాసిన లేఖపై సంతకాలు చేసిన వారిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సోమనాథ్‌లాహిరి, మార్క్సిస్టుపక్షానికి చెందిన శ్రీ జ్యోతిబాసు, ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ హేమంతకుమార్‌బోస్ తదితర ముఖ్యులు వున్నారు.

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. ఘోష్ కూడా ఈ లేఖపై సంతకం చేశారు.

మొత్తం 141 మంది శాసనసభ్యుల తరఫున ఆయా పార్టీల ప్రతినిధులు గవర్నరుకు వ్రాసిన లేఖపై సంతకాలు పెట్టారు.

కేంద్ర మాజీమంత్రి శ్రీహుమాయూన్ కబీర్ నివాసగృహంలో ప్రతిపక్షపార్టీల నాయకుల మధ్య జరిగిన చర్చల పర్యవసానము ఈ లేఖ అని తెలుస్తున్నది.

తమ 10 పార్టీలు కలిసి ఏర్పాటుచేసే మంత్రివర్గంగురించి అజయ్‌ముఖర్జీతో సంప్రతింపులు జరపవలసిందిగా రాష్ట్ర గవర్నర్‌ను ఆ లేఖలో కోరారు.

చర్చల వివరాలు

దేశ సేవకు అంకితమయ్యే ప్రభుత్వాన్ని యేర్పాటుచేసే అవకాశాలపై ప్రతిపక్ష పార్టీలు నేడు రెండు గంటలపాటు చర్చలు జరిపాయి.

ఇందులో తాము ఐక్యం కావాలన్న ప్రజల కర్తవ్యాలను నాయకులు గమనించారని ప్రతినిధి ఒకరు చెప్పారు.

బంగ్లాకాంగ్రెస్ నాయకులు ప్రొ॥ హుమాయూన్‌కబీర్ నివాసగృహంలో, యీ సమావేశం జరిగింది.

సంయుక్త ప్రకటన

కాంగ్రెస్‌పై పూర్ణ విజయం సాధించిన బెంగాల్ ప్రజలను అభినందిస్తూ సమావేశానంతరం, యీ నాయకులు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

ఆ ప్రకటనలో యిలా వున్నది:

"మేము ఐక్యతనాశుంది. దేశ సేవకు అంకితమయ్యే ప్రభుత్వాన్ని యేర్పాటు చేసే బాధ్యత కర్తవ్యం మాపైన పడినందుకు మేము గమనించాం. ఇందులకై దీనికి సంబంధించిన పార్టీల, వర్గాల, వ్యక్తులతో సమాలోచనలు జరుపుతున్నాం. రెండు మూడు రోజులలోపల ఒక నిర్ణయానికి రాగలమనే విశ్వాసంతో వున్నాం."

శాంతి కల్లోలనకచే అభివృద్ధిని రోకుకుల, కష్టించుపనుల ఏకైకలక్ష్యాలకను మొదిలించాలనీ, ఐక్యంగానూ, శాంతితోనూ తిరగాలని ఈ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పై ప్రకటనపై ఈ క్రిందివారు సంతకాలు చేశారు. అజయ్ ముఖర్జీ (బంగ్లా కాంగ్రెస్) హేమంతకుమార్‌బోస్ (ఫార్వర్డ్ బ్లాక్) శ్రీ జ్యోతిబాసు (మార్క్సిస్టు), శ్రీ సోమనాథ్ లాహిరి (కమ్యూనిస్టు), శ్రీ తరీద్ చౌధురి (ఆర్. యస్. పి), ప్రొ॥ హుమాయూన్ కబీర్ (బంగ్లాకాంగ్రెస్)

ఇరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనతర్వాత బెంగాల్‌లో ఉభయ ఐక్యసంఘటనల ఆధ్వర్యాన ప్రభుత్వాన్ని యేర్పాటు చేయబోతున్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రకారం తాము ప్రతిపక్ష స్థానాలను అలంకరించడానికి నిర్ణయించు కొన్నామని బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రకటించింది.

నూతన మంత్రివర్గం యేర్పాటు చేసేంత వరకు ప్రభుత్వ కార్యకలాపాలనునిర్వహించవలసిందిగా రాజీనామాయిచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సేన్‌కు గవర్నర్ తెలియ చేశారు.

శ్రీ సేన్ ప్రధాన ప్రభుత్వ నివాసాలయం అయిన రైటర్స్ భవనానికి నిన్న ఆయన హాజరుకాలేదు. రాజభవన్‌లో నిన్న పైళ్ళను తిరగేశారు.

పట్నాయక్ పరాజయం

భువనేశ్వర్, ఫిబ్రవరి 26

ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి 1962 దరిమిలా కాంగ్రెస్ కేంద్ర నాయకుల్లో ఒకరుగా పరిగణింపబడుతూ వచ్చిన ఒరిస్సా కాంగ్రెస్ నియంత నిజా పట్నాయక్. రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి నీల మణి రౌత్‌రే ఎన్నికల్లో పరాజయం పొందారు.

మాజీ బడివంతులు, ప్రజాసోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ దండపాణి సంతి పట్నాయక్‌ను 16 వేల ఓట్లు మెజారిటీతో పాతమూడా శాసన సభా నియోజకవర్గంలో ఓడించారు. శ్రీ రౌతురే పురా శాసనసభా నియోజకవర్గంలో హరేకృష్ణ మహతాబ్ చేతిలో 21,000 ఓట్ల వ్యత్యాసంతో ఓడిపోయారు.

రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ బిజుపేంద్ర మిశ్రా, మరో డిప్యూటీ మంత్రి శ్రీ చిత్తరంజన్ నాయక్ కూడా ఓడిపోయారు.

ముఖ్యమంత్రి శ్రీ సదాశివ త్రిపాఠి, మాజీముఖ్యమంత్రి బిరేన్ మిత్రాతన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులంతా ఓడిపోయారు.

కేంద్ర ఉక్కుమంత్రి ఓటమి

పాలక్కాడు, ఫిబ్రవరి 24

కొచాంయలి పార్లమెంటు నియోజకవర్గంలో కేంద్ర ఇనుము, ఉక్కుమంత్రి శ్రీ టి.యస్. సింగ్ యస్. యస్. పి. అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

యస్ యస్. పి. అభ్యర్థికి 1595 ఓట్ల మెజారిటీ వచ్చింది.

కె. డి. మాలవీయా ఓటమి

ఉత్తరప్రదేశ్‌లో బోమారియాగంజ్ పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసిన శ్రీ కె. డి. మాలవీయా ఓడిపోయారు.

కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 అసెంబ్లీస్థానాన్ని సంపాదించుకోగా మార్క్సిస్టుపార్టీ రెండు శాసనసభ స్థానాలను సంపాదించుకొన్నది.

మార్క్సిస్టుపార్టి ఈ రాష్ట్రంలోగల తన రెండు లోక్‌సభా స్థానాలనుకోల్పోయింది.

ఇప్పటికి ప్రకటించబడిన లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల ఫలితాలనుబట్టిచూస్తే కమ్యూనిస్టు పార్టీ తన బలాన్ని కేరళ, మైసూరు, మహారాష్ట్ర, ఒరిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్ పశ్చిమ బెంగాల్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్ మణిపూర్‌లలో పెంచుకోగల్గిందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. మార్క్సిస్టు పార్టీ బలంకూడా బెంగాల్, కేరళ, మద్రాసు, బీహార్‌లలో పెరిగింది.

ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీకి గతంలోలోక్‌సభలో 21 స్థానాలు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికి అందిన పరిశీలన ప్రకారం కమ్యూనిస్టుపార్టి 21 లోక్‌సభ స్థానాలను సంపాదించుకోగా మార్క్సిస్టుపార్టీ 19 స్థానాలను సంపాదించుకొన్నది.

కేరళలో కమ్యూనిస్టుపార్టీ తన అసెంబ్లీ స్థానాలను 9 నుండి 11 కి పెంచుకోగల్గింది. మార్క్సిస్టుపార్టీ తన బలాన్ని 52 స్థానాలకు పెంచుకోగల్గింది.

మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టుపార్టీ తన బలాన్ని నిలుపుకొని రెండు స్థానాలను గెల్చుకోగా, మార్క్సిస్టుపార్టీ డి. యం. కె. స్వతంత్రపార్టీల సహకారంతో 11 అసెంబ్లీ స్థానాలను సంపాదించుకోగల్గింది.

మహారాష్ట్రలో కమ్యూనిస్టు పార్టీ 10 అసెంబ్లీ స్థానాలను, రెండు పార్లమెంటు స్థానాలను సంపాదించి, తన బలాన్ని గణనీయంగా పెంచుకోగల్గింది. అయితే మార్క్సిస్టుపార్టీ ఒక అసెంబ్లీ స్థానాన్ని మాత్రమే సంపాదించుకొన్నది.

బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో కమ్యూనిస్టు పార్టీ తన బలాన్ని గణనీయంగా పెంచుకోవటం గమనార్హమని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

లోక్‌సభ బలాబలాలు

మొత్తం స్థానాలు :	521
ఫలితాలు ప్రకటించిన స్థానాలు	496
కాంగ్రెస్	274
స్వతంత్ర	43
జనసంఘ్	35
ఎస్ ఎస్. పి	22
కమ్యూనిస్టుపార్టీ	21
మార్క్సిస్టులు	19
పి. ఎస్ పి	9
బంగ్లా కాంగ్రెస్	5
సంత్ అకాలీదళ్	3
డి ఎం కె	25
ఆర్ ఎస్ పి.	2
ముస్లింలీగ్	2
ఫార్వర్డ్‌బ్లాక్	2
రిపబ్లికన్	1
ఇండిపెండెంట్లు	33

గమనిక

విద్యుత్ సరఫరా బంద్ అయిన కారణంగా 25 వ తేదీ 'విశాలాంధ్ర' పత్రికను కొన్ని ప్రాంతాలకు సరఫరా చేయలేకపోయినాము మా యిబ్బందిని పాఠకులు సహృదయతతో గమనిస్తారని ఆశిస్తున్నాము.

ఇట్లు,
మేనేజరు

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం సమావేశం

ఎన్నికల ఫలితాలపై ప్రాథమిక సమీక్ష

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేడిక్కడ సమావేశమై ఎన్నికల ఫలితాల గురించి ప్రాథమిక సమీక్ష జరిపింది.

6 కోస్తాజిల్లాల్లో పౌర జీవితం తారుమారు

విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె

విషమరూపం: పత్రికలు, సినిమాలు, నీటిసరఫరా సైతం లేని స్థితి

విజయవాడ, ఫిబ్రవరి 26

విద్యుచ్ఛక్తి కార్మిక సమ్మె ప్రారంభమై నేటికి 27 రోజులైంది. 24వ తేదీ అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు 6 ఆంధ్ర కోస్తాజిల్లాల్లో విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

సమ్మెవాయిదా జరిపిన పిధ్వంసకర్మలే యిందుకు కారణమని అధికారులు చెబుతున్నారు.

విజయవాడ, రాజమండ్రి, గుంటూరు పట్టణాలు పూర్తిగా అంధకారంలో మునిగిపోయాయి. ఇళ్ళలో దీపాలు వెలుగకపోవడమే గాక, మంచినీటి సరఫరాకూడా చాలా గంటల పాటు లేకపోయింది.

విజయవాడలో పత్రికల మూత

విజయవాడనుంచి వెలువడే దినపత్రికల ప్రచురణ నిలిచిపోయింది.

సినిమాహాళ్ళుకూడా మూసివేశారు. వివిధ వర్తకులు మూతపడ్డవి.

విజయవాడలోని వర్‌హౌసును పని చేయించడానికి విద్యుచ్ఛక్తికాక అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజు రాత్రి నిర్ణీతకాలపు విద్యుచ్ఛక్తి సరఫరా పునరుద్ధరించబడవచ్చునని ఆశిస్తున్నారు.

మూగపోయిన రేడియో స్టేషన్

శనివారం ఉదయం ఆకాశవాణి విజయవాడ రేడియో కేంద్రంకూడా మూగపోయింది. తరువాత కొన్ని గంటలకు ప్రత్యామ్నాయ యేర్పాట్లు చేసుకొని ప్రసారాలు ప్రారంభించారు.

ఇళ్ళలో రేడియోలు వుండికూడా సకాలంలో ఎన్నికల ప్రత్యేక ప్రసారాలు వినలేక పోవటం చాలా అశాభంగం చేసాడు. ట్రాన్సిస్టర్ సెట్లున్న అదృష్టవంతుల కోసం వేల్డ్రాం ప్రారంభించారు.

రాజమండ్రి

రాజమండ్రిలో నిన్న మంచినీటి సరఫరా కూడా నిలిచిపోయింది.

సమ్మె పరిస్థితి

24 వ రోజున నిన్న సమ్మె పరిస్థితి పురోగతి విషమ రూపం ధరించిందని అధికారులు చెబుతున్నారు. ఆంధ్ర జిల్లాల్లో సమ్మె పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు.

నిన్న గుంటూరులో 30 మంచినీటి, నిరసనలలో 310 మంచినీటి సమ్మె దాడులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

తెలంగాణాలో

తెలంగాణాలో కూడా విద్యుత్ కార్మికులు సమ్మె ప్రారంభించేయాడనలు కానవస్తున్నవి. నాలు అందజేసిన సమ్మె నోటీసు గడువు నిన్నటితో ముగిసింది.

ఢిల్లీకి కామరాజ్ పయనం

మద్రాసు, ఫిబ్రవరి 26

రేపు ఢిల్లీలో జరుగనున్న కాంగ్రెస్ కార్యవర్గ, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సమావేశాలకు హాజరయ్యేందుకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

విద్యుత్ సరఫరా లేక విజయవాడలో పౌర జీవితం

బంద్: కార్మికుల సమ్మె పరిష్కార సూచనలు మృగ్యం

విజయవాడ, ఫిబ్రవరి 26

విజయవాడలో విద్యుత్ సరఫరా బంద్ కావటం మూలంగా పౌర జీవితం పూర్తిగా స్తంభించింది 25వ తేదీ రాత్రి 2 గంటలకు ఆగిపోయిన విద్యుత్ సరఫరా, తిరిగి ఈ రోజు రాత్రి 12 గంటలకు అన్ని ప్రాంతాలకు ప్రారంభం అయ్యింది.

టెలిఫోన్, టెలిగ్రాఫ్ కార్యాలయాలతోసహా, పరిశ్రమలు పత్రికా కార్యాలయాలలో పని స్తంభించిపోయింది. టెలిప్రింటర్లు పని చేయక బయట ప్రపంచం వార్తలు అందకుండా పోయాయి

12 గంటలకు విద్యుత్ సరఫరా తిరిగి ప్రారంభమయినా నికరంగా సరఫరా పుండడంలేదు విద్యుత్‌లేక ఈ రోజు సాయంత్రం, నిన్న ఉదయం పత్రికలు వెలువడలేదు

మంచినీటి సరఫరాకు కూడా ఈ పరిస్థితివల్ల అంతరాయం ఏర్పడింది.

ఈ పరిస్థితికి కారణమయిన విద్యుత్ కార్మిక సమ్మె పరిష్కారం అయ్యే సూచనలు ఎక్కడా కనిపించటంలేదు.

విద్యుత్ కార్మికుల కృతనిశ్చయం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 24

శ్రీకాకుళం జిల్లా విద్యుత్ కార్మికుల అత్యవసర సమావేశంలో విద్యుత్ కార్మికుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా నిరసించారు.

సమ్మె కాలంలో ఏర్పడిన విద్యుచ్ఛక్తి అంతరాయములను, విద్యుత్ కార్మికులు ఎంత మాత్రము బాధ్యులారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ కార్మికులు నేటికి 27 రోజులుగా శాంతియుతంగా సమ్మె కొనసాగించుచున్నా ప్రభుత్వము, ఒక వైపున సంప్రతింపులు జరుపు కాలంలోనే ఒక వైపున కార్మిక నాయకులను నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండించారు తమ న్యాయమైన కోర్కెలు తీరేవరకు, శాంతియుతమైన నిరవధిక సమ్మె కొనసాగించుతామని తీర్మానించారు.

తమ నాయకులు అరెస్టయినప్పటికి నేటికి 27 రోజుల నుండి శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికుల ధైర్య సాహసములను, ఓర్పును కార్యదీక్షను ఏలూరు ప్రాంతీయసంఘం అభినందించింది. ఇటీవల దుర్ధర నిర్బంధంతో, బహుళతోపాత్యాగానికైనా సిద్ధపడి, ఎటువంటి దౌర్జన్యాలకు లొంగక కోర్కెలు సాధించే వరకు సమ్మెను కొనసాగించాలని కోరింది.

విద్యుత్ కార్మికుల మూకుమ్మడి అరెస్టులు

నిడదవోలు సబ్ డివిజన్‌లో 323 మంది నిర్బంధం

నిడదవోలు, ఫిబ్రవరి 24

నిడదవోలు సబ్ డివిజన్‌లో 323 మంది విద్యుత్ కార్మికులను నేడు అరెస్టు చేశారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉత్తర్వుల మేరకు ఈ మూకుమ్మడి అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది.

జనవరి 21వ తేదీనుంచి సమ్మె చేస్తున్న విద్యుత్ కార్మికులను భయపెట్టే, వారిలోని పోరాట సంకల్పాన్ని దెబ్బతీయుటకు ఈ అరెస్టులు సాగిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సబ్ డివిజన్‌లో 5 గురు విద్యుత్ కార్మిక నాయకులను పోలీసులు రెండు రోజులక్రితమే అరెస్టు చేశారు.

స్థానిక ప్రముఖులు నేడు అరెస్టయిన కార్మికులను జైలులోనుండి విడిపించారు.

ప్రభుత్వ మొండి వైఖరి మూలంగా రైతులను కల్గుతున్న యిబ్బందులు

అక్కిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 25

విద్యుత్‌కార్మికుల కోర్కెల విషయంలో ప్రభుత్వ మొండి వైఖరిమూలంగా, రైతులు పడుతున్న యిబ్బందులను వివరిస్తూ శ్రీ జె. రామచంద్రరావు ఈ విగువ ప్రకటన చేశారు

"విద్యుచ్ఛక్తి కార్మికులు సమ్మె ప్రారంభించి సుమారు నెలరోజులు కావచ్చుచున్నది. విద్యుచ్ఛక్తి బోర్డు వైఖర్యన్‌గారికి సమ్మె చేస్తున్న కార్మిక నాయకులకు ఏవిధమైన ఒప్పందం ఇంతవరకు కుదరకపోవడం. కరెంటు బావులు క్రింద పైరులు పండించే రైతుల దురదృష్టం అని చెప్పకతప్పదు. కరెంటు బావులక్రింద పేసిన పురాకు, మిర్చి, వేరుసెనగ, పైర్లు పలు పలు మాదే దుస్థితి ఏర్పడి, రైతులకు అపార నష్టం కలిగే పరిస్థితి ఏర్పడినది. అటు విద్యుచ్ఛక్తి బోర్డు వైర్మన్‌గారు, ఇటు కార్మికులు ఎవరి జీతాలు వారు పుచ్చుకుంటున్నారు గాని, రైతుల మొర ఆలకించే వారు కానరావడం లేదు. రైతులు బావులవద్ద కరెంటు ఎప్పుడు వస్తుందా, తోటలు ఎప్పుడుతడుపుకుందామా అని రాత్రింబవళ్ళు పడిగాపులు పడుచున్నారు. పగలు వచ్చినపుడు పగలు, రాత్రివచ్చినపుడు రాత్రులు చేతి లైట్లు పెట్టుకొని ఆదరువుగా కూలీలను చేసుకొని ఎంతోప్రయాసతో కరెంటు లభ్యమయిన స్వల్ప వ్యవధిలో తోటలు తడుపుకున్నారు. ఎంతలు తీవ్రం అయిన కొలది తోటలకు నీటితడుపు ఎక్కువగా ఉండవలెను. అందుకుగాను కరెంటు రోజు సమానం ఉండేగాని తోటలను ఈ ఎండలలో రక్షించుకొనే అవకాశం ఉండదు. సమ్మెకొనసాగినంత కాలంరైతులు దారవడవలసిందేనా లేక ప్రభుత్వంగాని విద్యుచ్ఛక్తిబోర్డువారుకాని ప్రత్యామ్నాయ పద్ధతులు ఆలోచించి రైతులను రక్షిస్తారా లేదా అనే సందేహం కలుగుతోంది.

రాయదుర్గంలో విద్యుత్కార్మిక సంఘ నాయకుల అరెస్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 24

విద్యుత్కార్మిక నాయకులు శ్రీయుతులు సుదర్శనం, పీటరు, రామప్ప, ఓబులేసు, నేనలను నిన్న అరెస్టు చేశారు.

సామర్లకోటలో

పెద్దాపురం, ఫిబ్రవరి 25

22 వ తేదీన సామర్లకోట పోలీసులు, సామర్లకోట నెత్తనుకు చెందిన నది మంది, పెద్దాపురం నెత్తనుకు చెందిన నలుగురు విద్యుత్కార్మికులను అరెస్టు చేశారు. మరు నటి రోజు బెయిలుమీద విడుదల చేశారు.

ఈ ప్రాంతంలో విద్యుత్కార్మికుల సమ్మె జయప్రదంగా జరుగుచున్నది.

హైద్రాబాద్‌లో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం

మార్చి, 1, 2 తేదీలలో జరుగుతుందని ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం మార్చి 1, 2 తేదీలలో జరగవలసి ప్రకటించినట్లు విజయవాడలో గాక అదే తేదీలలో హైద్రాబాద్‌లో జరుగుతుందని రాష్ట్ర పార్టీ కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

తత్ఫలం మార్పును సభ్యులందరూ గమనించి సకాలంలో హైద్రాబాద్ చేరుకోవాలని కోరుతున్నది.

సమావేశం మార్చి 1 న సాయంత్రం 3 గంటలకు ప్రారంభమౌతుంది.

చర్చనీయాంశాలు: 1 జనరల్ ఎన్నికలు, 2, తదితర విషయాలు.

వియత్నామ్ ఆఖరి గెరిల్లాయుద్ధ విధానమట

వియత్నాం యుద్ధంపై రోస్టాప్ ప్రసంగం

లీడ్స్, ఫిబ్రవరి 23

వియత్నాంలో జరుగుతున్న యుద్ధం మావో గెరిల్లా యుద్ధపద్ధతుల్లో ఆఖరి పద్ధతి అని విదేశ వ్యవహారాల్లో జాన్సన్ ప్రత్యేక సలహాదారు ప్రొఫెసర్ రోస్టాప్ నేడిక్కడ చెప్పారు.

మూడోప్రపంచంలో జరుగుతున్నసాంస్కృతిక విప్లవం ఆధునిక చరిత్రలో ఒక అద్భుతమైన నాటకమని లీడ్స్ విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తూ ఆయన చెప్పారు.

బెంగాల్ శాసనసభలో బలాబలాలు

బెంగాల్ శాసనసభలో సభ్యుల మొత్తం సంఖ్య 280.

పార్టీలవారీ బలాబలాలు ఈ విధంగా వున్నాయి.

మొత్తం స్థానాలు	280
కాంగ్రెసు	127
ప్రజా ఐక్యసంఘటన	64
[బంగ్లా కాంగ్రెసు 35, కమ్యూనిస్టుపార్టీ 18, ఫార్వర్డ్‌బ్లాక్ 13]	
మార్క్సిస్టు ఐక్యసంఘటన	62
[మార్క్సిస్టులు 43 ఎస్. ఎస్. పి. 7, ఆర్. ఎస్. పి. 6, యస్. యస్. పి. 3, మార్క్సిస్టు ఫార్వర్డ్ బ్లాక్ 1, వర్కర్సు పార్టీ 2]	
పి ఎస్. పి.	7
లోక్ సేవాసంఘ్	3
గూర్ఖాలీగ్	2
స్వతంత్ర	1
జనసంఘం	1
ఇండిపెండెంట్లు	13

బీహార్ అసెంబ్లీలో బలాబలాలు

మొత్తం స్థానాలు	318
ప్రకటించిన ఫలితాలు	315
కాంగ్రెసు	126
జనసంఘం	26
కమ్యూనిస్టుపార్టీ	24
యస్. యస్ పి.	67
పి. యస్. పి.	17
మార్క్సిస్టు	4
స్వతంత్రపార్టీ	4
ఇండిపెండెంటు	23
జన్‌కాంతిదళ్	21
ఇతరులు	3

మహారాష్ట్ర అసెంబ్లీలో బలాబలాలు

మొత్తం స్థానాలు :	270
ప్రకటించిన ఫలితాలు :	265
కాంగ్రెసు	199
పెజెంట్స్ వర్కర్స్‌పార్టీ	19
కమ్యూనిస్టుపార్టీ	10
పి యస్ పి.	8
రిపబ్లికన్‌పార్టీ	4
ఎస్. ఎస్. పి.	4
జనసంఘం	4
మార్క్సిస్టు	1
ఇండిపెండెంట్లు	16

అస్సాంలో పార్టీల బలాబలాలు

కాంగ్రెస్	70
కమ్యూనిస్టు	7
ఎస్. ఎస్ పి.	4
పి. ఎస్. పి.	3
స్వతంత్ర	1
అఖిలపక్ష కొండ నాయకులసభ	9
ఇండిపెండెంట్లు	21

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ

మొత్తం స్థానాలు	425
ప్రకటించిన ఫలితాలు	422
కాంగ్రెసు	199
జనసంఘం	97
ఎస్. ఎస్ పి.	41
కమ్యూనిస్టు పార్టీ	14
మార్క్సిస్టు	1
పి. ఎస్. పి.	11
రిపబ్లికన్‌పార్టీ	8
స్వతంత్ర	12
ఇండిపెండెంట్లు	41

విశాలాంధ్ర

పశ్చిమ బెంగాల్లో ప్రజాస్వామ్యశక్తుల కర్తవ్యం

పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో 280 అసెంబ్లీ స్థానాలలో 127 మాత్రమే సంపాదించిన కాంగ్రెసు పార్టీ తమ పరిపాలనను అత్యధిక బెంగాలీ ప్రజలు తిరస్కరించారని గుర్తించక తప్పలేదు బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తమ ఓటమి అనంతరం చేసిన ప్రకటనలో కాంగ్రెసుపార్టీ ఇతరులతో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పరచడం సాధ్యం కాదన్నాడు అంతేకాదు "ఇతర పార్టీల సహాయంతో ప్రభుత్వ మేర్పరచేకంటే అధ్యక్ష పరిపాలననే కోరుకుంటామ"ని కూడా చెప్పుకున్నాడు.

ఎన్నికలలో బెంగాల్ ప్రజలిచ్చిన తీర్పును వినమ్రతతో స్వీకరించే హుందాతనం సేన్ మాటల్లోకన్పించకపోగా, కాంగ్రెస్ పార్టీని ఓడించిన ప్రజాస్వామ్య పక్షాలకు ప్రభుత్వాన్ని స్థాపించే అవకాశ మివ్వకుండా అధ్యక్షపరిపాలన కాంక్షించే కుళ్ళుబోతు ధోరణి వ్యక్తమవుతుంది. అధ్యక్ష పాలన చాటున తమ పార్టీ పెత్తనాన్నే పరోక్షంగా సాగించుకోవాలనే స్వార్థబుద్ధికి, సంకుచిత దృష్టికి ముఖ్యమంత్రి సేన్ ప్రకటన నిదర్శనం కాగలదు.

నూతన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో జనసంఘం స్వతంత్ర పార్టీలకు చెరివొకస్థానం మాత్రమే లభ్యమయింది. తక్కిన స్థానాలన్నీ ప్రజా ఐక్యసంఘటనకు, వామపక్ష ఐక్యసంఘటనకు వారితో ఎన్నికల ఒప్పందం చేసుకున్న వారికి లభ్యమయ్యాయి వీరంతా సమావేశమై బంగ్లా కాంగ్రెసు నాయకుడు అజయ్‌ముఖర్జీని ప్రతిపక్షాలకు నాయకుడుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గవర్నరుకు లేఖవ్రాస్తూ బెంగాల్ అసెంబ్లీలో 160 సభ్యులున్న తమ సంయుక్తపక్షానికి మెజారిటీవుందనీ, కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు తమ నాయకుడు అజయముఖర్జీకి అవకాశ మివ్వాలనీ తెలియజేశారు

ఈ విధంగా ప్రజాస్వామ్య పక్షాలన్నీకలసి ఏకగ్రీవంగా నాయకుని ఎన్నుకోవడంద్వారా, బెంగాల్ రాష్ట్రంపై అధ్యక్షపరిపాలనను రుద్దేందుకు కాంగ్రెసు నాయకమ్మన్యులకు అవకాశ మివ్వకుండా జాగ్రత్త వహించినందులకు అభినందించుతున్నాం. ఎన్నికలముందు ఏకైక ఐక్య సంఘటన నిర్మాణానికి నిరాకరించిన మార్క్సిస్టు నాయకుడు శ్రీ ప్రమోద్‌దాసుగుప్తా "కాంగ్రెసు వ్యతిరేక శక్తులన్నీ కలసి ప్రభుత్వాన్ని ఏర్పరచేందుకు, ప్రజలిచ్చిన తీర్పును గుర్తించేందుకు" తమ పార్టీ సంసిద్ధతను తెలియజేశారు,

అవినీతికి లంచగొండితనానికి పేరుమోసిన ఇరవై యేళ్ళకాంగ్రెసు పాలనతో పశ్చిమ బెంగాల్ ప్రజలు విసుగెత్తిపోయారు. కాంగ్రెసు ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన బ్రహ్మాండమైన అసమ్మతి ప్రదర్శనలు, ప్రజా పుర్యమాలే అందుకు ప్రత్యక్షసాక్ష్యాలు. వాటి ఆతాడికి కాంగ్రెసుపార్టీకూడ బ్రద్దలై పోయింది. అజయ్‌ముఖర్జీ నాయకత్వాన బంగ్లా కాంగ్రెసు ఏర్పడింది,

ఎన్నికలముందే కాంగ్రెసేతర ప్రజాస్వామ్యపక్షాలన్నీ ఐక్యసంఘటనగా ఏర్పడివుంటే పశ్చిమ బెంగాల్లోకూడా కేరళలో వలె కాంగ్రెసువార్టీ ఘోరపరాజయం పొందేది ఐక్యసంఘటనకు ప్రస్తుతాని కంటే గొప్ప విజయం లభ్యమయ్యేది. అందుకొరకు కమ్యూనిస్టు పార్టీ ఎంతో కృషి చేసింది.

కాని మార్క్సిస్టుపార్టీ నాయకులు కేవలం కమ్యూనిస్టు పార్టీపై విద్వేషంతో అలాంటి ఏకైక ప్రజాస్వామ్య ఐక్యసంఘటనకు అవరోధాలు కల్గించారు కాంగ్రెసు పార్టీని ఓడించటంకంటే కమ్యూనిస్టు పార్టీకి బలంలేదని నిరూపించడమే తమ ధ్యేయంగా పెట్టుకొన్నారు అధికార కాంగ్రెస్ పార్టీకి-బంగ్లా కాంగ్రెసుకు తేడా లేదని వితండవాదంచేశారు. బంగ్లా కాంగ్రెసును, కమ్యూనిస్టు పార్టీని మినహాయించి, ఇతర చిన్న పార్టీలతో కలసి తాము పేరుగా వామపక్ష ఐక్య సంఘటన ఏర్పరచారు అందుచేతనే కమ్యూనిస్టు పార్టీ బంగ్లా కాంగ్రెసు ఫార్వర్డ్ బ్లాక్ తదితరులతో కలసి ప్రజా ఐక్య సంఘటన ఏర్పరచి ఎన్నికల పోరాటంలో దిగింది.

ఎన్నికలలోసైతం మార్క్సిస్టు నాయకత్వం అనుసరించిన పైఖరి విచిత్రమైనది. ఒకవైపున అన్ని పార్టీలకంటే తమదే పెద్దపార్టీ అని చెప్పుకుంటూ ముఖ్య మంత్రితో సహా కాంగ్రెసు మంత్రులకు, అతుల్యఘోష్‌వంటి కాంగ్రెసు అగ్ర నాయకులకు తమ అభ్యర్థులను పోటీ పెట్టలేదు. ప్రముఖులైన కమ్యూనిస్టు అభ్యర్థులకు పోటీ పెట్టారు. తమ పార్టీ ప్రధాన పార్టీగా ఎన్నుకోబడాలనే ఆకాలక్ష వారికుందేగాని కాంగ్రెసు పార్టీని చిత్తుగా ఓడించాలనే ధ్యేయం లోపించింది, ఈద్వంద వైఖరి ఫలితంగా మార్క్సిస్టు నాయకుల నిజాయితీని "బసుమతి"లాంటి ప్రజాస్వామ్య పత్రికలు ప్రశ్నించాయి

కమ్యూనిస్టు పార్టీ, బంగ్లా కాంగ్రెసు, ఫార్వర్డుబ్లాకులు ఏర్పరచిన ప్రజాఐక్యసంఘటన ముఖ్య మంత్రితోసహా కాంగ్రెసు అగ్ర నాయకులందరితో ఢీకొన్నది. వారిని ఓడించడంలో ప్రముఖ పాత్ర వహించింది. బెంగాల్ ప్రజలు ఎన్నికలలో కాంగ్రెసు పార్టీని మైనారిటీగా చేసివేశారు.

ఎన్నికల ఫలితాలను బట్టికూడ రెండు ఐక్యసంఘటనల మధ్య ఘర్షణ లేకపోతే కమ్యూనిస్టుపార్టీ సూచించినట్లుగా రెండూ కలసి ఏకైక ఐక్య సంఘటనగా ఎన్నికల రంగంలో కృషిచేస్తే మరింత గొప్ప విజయం సాధించగలిగేవని తేటతెల్లమయింది.

ఎన్నికలసంతరమైనా ఉభయ ఐక్య సంఘటనల్లోని పార్టీలు, ప్రజాస్వామ్య పక్షాలన్నీ కలసి ఏకగ్రీవంగా నాయకుని ఎన్నుకోవడం ముదావహం. అజయ్‌ముఖర్జీ పేరును ఫార్వర్డు బ్లాక్ నాయకులు హేమంతకుమార్ బాసు ప్రతిపాదించగా, మార్క్సిస్టు నాయకుడు జ్యోతిబాసు బలపరచారని తెలుస్తుంది. ఇకముందుకూడ మార్క్సిస్టు నాయకులు తమ పూర్వ వైఖరిని మార్చుకుని, కాంగ్రెసేతర ప్రజాస్వామ్య ప్రతిపక్షాలన్నిటితో సహకరించాలి. ఐక్యసంఘటన ప్రభుత్వ స్థాపనా కృషిలో పాల్గొనాలి.

బెంగాల్‌పై అధ్యక్ష పరిపాలన రుద్దేందుకు పి. సి. సేన్ లాంటి కాంగ్రెస్ ప్రముఖుల పన్నాగాలను ఓడించేందుకు అటొకటే మార్గం. బెంగాల్ ప్రజాశ్రేయస్సు కోరే వారందరి కర్తవ్యం నేడదే!

చరిత్ర విధించిన తీర్పు

బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయముఖర్జీ నాయకుడుగా బెంగాల్‌లో నేడు ప్రజాతంత్ర ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు 10 ప్రతిపక్షాలు సన్నాహాలు ప్రారంభించాయి. గవర్నరు శ్రీ అజయముఖర్జీని ఆహ్వానించారని వార్త. బెంగాల్లో ఐక్యసంఘటనవల్ల. బంగ్లా కాంగ్రెస్‌వల్ల మార్క్సిస్టులు అనాడు వెలిబుచ్చిన అభిప్రాయాలను దిగువ యిస్తున్నాం. ఆ బంగ్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అజయముఖర్జీ నాయకత్వాన్నే నేడు మార్క్సిస్టులు - చరిత్ర యిచ్చిన తీర్పు ననుసరించి - అంగీకరించక తప్పలేదు. మార్క్సిస్టులు ఈ వైఖరిని ముందే ప్రదర్శించివుంటే..... ఇక వదవండి

బంగ్లా కాంగ్రెస్ పొరత్యాన నడిచే రివిజనిస్టుల పన్నుగడలకు నిరసన అనే శీర్షికతో - "...రివిజనిస్టుపార్టీ మాత్రమే విడిపోయి బంగ్లా కాంగ్రెస్‌తో కలసి పేరే కూటమిని ఏర్పాటు చేసింది ... బంగ్లా కాంగ్రెస్ రివిజనిస్టులతో కలసి కాంగ్రెసును ఓడించాలన్న పట్టుదలతో లేకనీ, అందువల్ల వారు తమకు బలంలేని సీట్లలో పోటీ చేయడమే కాక ప్రతిపక్షాల ఓట్లను చీల్చి, కాంగ్రెస్ గెలుపుకు తోడ్పడే విధంగా ఉన్నాయనీ శ్రీ జ్యోతిబాసు అన్నారు. ఒకవేళగా చూస్తే నేడు బెంగాల్లో బంగ్లా కాంగ్రెస్ కూటమివారు సైంధవుడుగాఉండి వామపక్షాలను దెబ్బతీస్తున్నారని ఆయన అన్నారు.

—జనశక్తి 19-1-1967

"....ప్రస్తుతం కాంగ్రెస్ వ్యతిరేక వామపక్ష ఐక్య సంఘటనల విచ్ఛిత్తికి ఎవరి గొంతెమ్మకోర్కెలు కారణమో తెలియుచుంటున్నాయి. కమ్యూనిస్టుపార్టీనాయకత్వాన వున్నప్పుడు వామపక్షాల ఐక్యసంఘటన (బెంగాల్) విచ్ఛిన్నకర సంఘటన ఎలా అయింది? నకిలీ కొట్లాటల్లో భాగంగా ఎన్నికలముందు ఏర్పడిన బంగ్లా కాంగ్రెస్ నాయకత్వాన రివిజనిస్టులతో ఏర్పడ్డ ఐక్యసంఘటన ఎంత "అభ్యుదయకరమైంది" గమనిస్తున్నారు.

—జనశక్తి సంపాదకీయం 16-1-1967

"....అందుకే వీళ్ళు బెంగాల్లో ఇప్పుడే ఏర్పడ్డ అతివాద సంఘటనలోగాక మితవాద సంఘటనలో భాగస్వాములై వ్యవహరించుతున్నారు, పైగా మొన్నటి దాకా అన్ని ముఖ్యాంశాల్లోను, అన్ని కీలక సమస్యల్లోను కాంగ్రెస్ పాలకుల అడుగులకు మడుగులొత్తిన రివిజనిస్టులు ఇప్పుడు తాము లేకపోతే కాంగ్రెస్ వ్యతిరేక రంగం విచ్ఛిన్నమైపోయినట్లేనని యింటికప్పు ఎగిరిపోయేటట్లు అరుస్తున్నారు." ఒట్టిగొడ్డుకు అరుపులెక్కువ"న్న సామెత ఉండనే ఉంది.

"ఈ కాంగ్రెస్ వ్యతిరేక సంఘటన విచ్ఛిన్నానికి రివిజనిస్టులకు బెంగాల్లో దొరికిన మిత్రులెవరు? ప్రజా సోషలిస్టుపార్టీ, బంగ్లా కాంగ్రెసున్నూ...

"....రివిజనిస్టులకు దొరికిన సరికొత్త సహవాసం బంగ్లా కాంగ్రెసువారిది. కమ్యూనిస్టులను అంతిందడానికి ఇప్పుడాపార్టీకి రివిజనిస్టులు "ప్రజాతంత్ర" పార్టీగా నామకరణం చేశారు. కాని బంగ్లా కాంగ్రెస్‌కు, అసలు కాంగ్రెస్‌కు కార్యక్రమంలో ఏమీ తేడా లేదని రివిజనిస్టుల ఆరాధ్య దేవత 'పేట్రియట్' పత్రికే వ్రాస్తోంది. ఆ కాంగ్రెస్ విధానాలనే మేమైతే ఇంకా బాగా అమలుజరుపుతామని బంగ్లా కాంగ్రెస్ నాయకు లంటున్నారని వ్యాఖ్యానించింది.

"....గరమంతా రివిజనిస్టులు బూర్జువావర్గం తోక పట్టుకొనే రాజకీయాలను ప్రబోధించారు. అనుసరించారు. ఈ ఎన్నికలలో ఎంత కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యతిరేకులమని చెప్పుకుంటున్నా, ఆచరణలో కాంగ్రెస్‌చేతిలో భాగస్వాములైన బంగ్లా కాంగ్రెస్‌నో, ప్రజా సోషలిస్టుపార్టీనో వెంటేసుకువచ్చి పాలకవర్గ వ్యతిరేక సక్తిని విచ్ఛిన్నం చేస్తున్నారు. —జనశక్తి సంపాదకీయం 10-12-66

కేరళలీగ్ శాసనసభ పార్టీ నాయకుడుగా శ్రీ కోయా ఎన్నిక

కాలికట్, ఫిబ్రవరి 26

కేరళ శాసనసభకు ఎన్నుకోబడిన ముస్లిం లీగ్ సభ్యుల సమావేశం యీ నెల 24 న యిక్కడ జరిగింది. ఆ సమావేశంలో తమ శాసనసభ నాయకునిగా శ్రీ హెచ్. సి. కోయాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శాసనసభ పార్టీ సమావేశం తిరువనంతపురంలో త్వరలోనే తిరిగి జరుగుతుందని లీగ్ అధికార ప్రతినిధి తెలియజేశారు.

కేరళ శాసన సభకు అత్యధిక సంఖ్యలో ఎన్నుకోబడిన ఏకైక పార్టీల ఐక్యసంఘటనలో ముస్లింలీగ్ కూడా సభ్యురాలు. ముస్లింలీగ్ సభ్యులు 14 మంది ఎన్నికయ్యారు.

శాసనసభపార్టీకి యితర కార్యకర్తలను తర్వాత ఎన్నుకుంటామని ఆ ప్రతినిధి తెలియజేశాడు.

ఇంతవరకు పార్లమెంటుసభ్యుడుగావున్న మహమ్మద్ కోయా, పాల్‌ఘాట్ జిల్లా మంకాడ శాసనసభ నియోజక వర్గంనుండి శాసనసభకు యిప్పుడు ఎన్నికయ్యారు.

1961 లో కొంతకాలం పాటు కోయా కేరళ శాసనసభ స్పీకరుగావున్నారు అప్పుడు కాంగ్రెసు సి.యస్.పి. ముస్లింలీగ్‌తో కలసి మంత్రివర్గాన్ని నెలకొల్పింది. కాంగ్రెస్‌తో కలయికను తెగతెంపులు చేసుకోవలసిందిగా తమ పార్టీ నిర్ణయించినందున ఆయన తన పదవికి అప్పుడు రాజీనామా యిచ్చారు.

కేరళ ఐక్య సంఘటన మంత్రివర్గం నెలకొల్పే విషయంలోను, ఐక్య సంఘటన నాయకుని ఎన్నుకోవడం విషయంపైన ఐక్య సంఘటనలోని యితర పార్టీల నాయకులతో సంప్రతింపులు జరపడానికి కేరళ ముస్లింలీగ్ కౌన్సిల్ ముగ్గురితో ఒక కమిటీని ఏర్పరచింది.

ఆ కమిటీలో కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ బఫాకీ తంగల్, ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం సులేమాన్ సాయిబ్, మహమ్మద్ కోయా సభ్యులు.

24 న కాలికట్‌లో జరిగిన సమావేశానికి సయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకీ తంగల్ అధ్యక్షత వహించారు. మహమ్మద్ ఇస్మాయిల్, యితర ప్రముఖ నాయకులు సమావేశానికి హాజరయ్యారు.

ఎన్నికల తర్వాత పరిస్థితిపై పార్టీ ప్రధాన కార్యకర్తలు కోయా నివేదిక సమర్పించారు.

ఐక్య సంఘటన ప్రతినిధులను అత్యధిక సంఖ్యలో కేరళ శాసనసభకు, లోక్ సభకు ఎన్నుకున్నందుకు సమావేశం ప్రజలకు అభినందనలు తెలుపుతూ తీర్మానించింది.

గుజరాత్‌లో ముగ్గురు మంత్రుల ఓటమి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 24

గుజరాత్‌లోవున్న 18 మంది మంత్రులు గల మంత్రిమండలిలో, తిరిగి యేర్పాటు చేయబోతున్న మంత్రి మండలిలో 7 మంది మంత్రులు ఉండబోవడంలేదు. వీరిలో 3 గురు కాబినెట్ హోదాగలవారు. యిద్దరు ఉపమంత్రులు.

విద్యామంత్రి శ్రీమతి ఇందుమతి చిమన్‌లాల్, పంచాయతీ మంత్రి వజుభాయ్‌షాలు, ఎన్నికలలో పోటీ చేయలేదు. వ్యవసాయ మంత్రి, ఉత్సవభాయ్‌పటేల్, ఆర్థిక మంత్రి పుల్‌దేవాజీఠాకూర్, ప్రజా ఆరోగ్యమంత్రి మోహన్‌లాల్‌వ్యాస్ ఓడిపోయారు.

ప్రధాని పదవికి శ్రీ మురార్జీ పోటీ?

కాంగ్రెస్ పరాజయాలకు కామరాజ్ బాధ్యుడంటూ 'సిండికేట్' ధ్వజమెత్తే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ ఘోరపరాజయం పొందిన విషయంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌పై 'సిండికేట్' నాయకులు, ప్రధాని సన్నిహితవర్గాలవారు తీవ్రంగా ధ్వజమెత్తవచ్చునని భావించబడుతున్నది.

ప్రధాని పదవికి ఈ పర్యాయం సైతం శ్రీమురార్జీదేశాయి పోటీ చేయవచ్చునని భావించబడుతున్నది.

ఈ ఎన్నికల పరిస్థితిని గురించి చర్చించే నిమిత్తం కాంగ్రెస్ అధిష్ఠానవర్గం సమావేశమయ్యే సందర్భంలో శ్రీ కామరాజ్ ఈ వర్గాలనుండి నిశిత విమర్శకు లోనుకావచ్చు. అయితే అధ్యక్షపదవిని శ్రీ కామరాజ్ సైతం విరుదునగర్ నియోజకవర్గంనుండి విజయం పొందడంమూలంగా ఈ దాడి తీవ్రత కొంత తగ్గవచ్చునని భావించబడుతున్నది.

తన స్వరాష్ట్రంలోని ప్రజల మనోగతభావాలను, రాజకీయ అభిప్రాయాలను అంచనా వేయలేని శ్రీ కామరాజ్ యితర రాష్ట్రాలలోని పార్టీ సమస్యలను అసలే తెలుసుకొనలేదని వ్యాఖ్యానించబడుతున్నది.

దీనికి ప్రతిగా ప్రధాని ఇందిరాగాంధీ ఉత్తరప్రదేశ్ రాజకీయాలను అర్థంచేసుకొనడానికి తన కార్యకర్తలా ప్రయత్నించిందనీ, ఈ రాష్ట్ర కాంగ్రెసులోని ముఠా సమస్యల పరిష్కారానికి ఆమె స్వయంగా ప్రయత్నించిందని చెప్పబడుతున్నది.

బీహార్ సమస్య

బీహార్‌లో పరిపాలనా పరిస్థితిని మెరుగుపరచడానికి ఆ రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలని ప్రధానమంత్రి కొందరు సీనియర్ కేంద్ర ప్రభుత్వాధికారులు భావించారు. ప్రజలవిశ్వాసాన్ని కోల్పోయిన రాష్ట్ర ముఖ్యమంత్రి కె. వి. సాహెను తొలగించడానికి అనుమతి ఇమ్మని ప్రధాని శ్రీ కామరాజ్‌ను కోరింది. అయితే ఆయన "ఎన్నికలకు ముందు ఎలాటి మార్పు ఉండకూడదన్న" సిద్ధాంతాన్ని అంటిపట్టుకొని దానికి అనుమతిండ లేదట.

అంతేకాదు. శ్రీమహామాయా ప్రసాద్ సిన్హా రాంఘర్ మహారాజులు రాజీనామా యివ్వకుండా నిరోధించ దానికి సైతం శ్రీ కామరాజ్ ప్రయత్నించ లేదనికూడా ఆరోపిస్తున్నారు. అయితే ప్రధాన మంత్రి కీ॥శే॥ లాల్‌బహాదూర్ శాస్త్రికి అనుకూలురుగావున్న శ్రీ సాహీ శ్రీ కామరాజ్ రక్షణను పొందడమేగాక శ్రీయుతులు అతుల్యఘోష్, నందాల రక్షణను సైతం పొందిన విషయం స్పష్టం,

ఒరిస్సా పరాజయాలు

ఒరిస్సాలో కాంగ్రెస్ ఘోరపరాజయాలకు సైతం శ్రీ కామరాజ్ మాత్రమే కారణమని ఆరోపించబడుతున్నది.

ఒరిస్సాలో ఎన్నికలకు ముందు శ్రీ బిజూ పట్నాయక్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ప్రధానమంత్రి భావించింది.

కాని శ్రీ సదాశివ త్రిపాఠిని తొలగించడానికి శ్రీ కామరాజ్ నిరాకరించారు. అంతే గాదు. శ్రీ సత్యప్రియమహాంతి శాఖను సైతం మార్చరాదని శ్రీ కామరాజ్ శ్రీ సదాశివ త్రిపాఠిపై ఒత్తిడి తెచ్చారు.

శ్రీ సత్యప్రియ మహాంతి భువనేశ్వర్ నియోజకవర్గంలో డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ చేతిలో ఓడిపోయిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ కామరాజ్ తన చర్యలద్వారా ఒరిస్సా కాంగ్రెస్‌లో చీలికలనూ, ముఠాలనూ ఇంకా ఎక్కువగా కల్పించాడని ఆరోపించబడుతున్నది.

ఇక బెంగాల్ కాంగ్రెస్ విషయంలో శ్రీ అజయ్ ముఖర్జీ చేసిన ప్రయత్నాలను పరిశీలించవలసినదిగా శ్రీ, శే, లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరాగాంధీ కోరినప్పటికీ, శ్రీ అతుల్యఘోష్‌ను వ్యతిరేకించడానికి శ్రీ కామరాజ్ భయపడినట్లు చెప్పబడుతున్నది.

ఉత్తర ప్రదేశ్‌లో మూడో మురార్జీ కట్టడానికి ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీని తొలగించి, కాంగ్రెస్‌లోని అన్ని ముఠాలకు ప్రాతినిధ్యం ఇచ్చేలా నూతనమంత్రివర్గాన్ని నియమించడానికి సైతం శ్రీ కామరాజ్ నిరాకరించారు. శ్రీమతి కృపలానీ అంటే శ్రీ కామరాజ్‌కు ఏమాత్రం గౌరవం లేకపోయినప్పటికీ శ్రీమతి కృపలానీకిమైనోగా పని చేసిన వ్యక్తిసైతం శ్రీ కామరాజ్ సంప్రదాయాలలో వున్నారు.

ప్రధాన మంత్రికి శ్రీ సి.బి. గుప్తా అంటే ఇష్టంలేక పోయినప్పటికీ పార్టీ ప్రమోజనాల దృష్ట్యా శ్రీ సి. బి. గుప్తా నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం ఏర్పడాలని శ్రీమతి ఇందిరాగాంధి భావించారు.

రాజస్థాన్‌లో కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ సంపాదించలేక పోవడానికి శ్రీ సుఖదేవ్ ఆర్యా నాయకత్వాన తిరుగుబాటు కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్‌నుండి నిష్క్రమించడమే ఏకైక కారణమని భావించబడుతున్నది. దీనిని నిరోధించడానికి సైతం శ్రీ కామరాజ్ విఫలమైనారని ఆరోపణ.

ఈ ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ పరాజయాలపై ప్రధాని సన్నిహితవర్గాలవారు శ్రీ కామరాజ్‌పై ఈ విధ్వంసాలు చేస్తున్నారు. వీటిలో కొన్నింటిని 'సిండికేట్' సైతం బలపరుస్తున్నది.

దుర్గాపూర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ వర్కింగు కమిటీ ఎన్నికలలో శ్రీ కె. డి. మాలవీయను శ్రీ దర్బారాసింగ్ ఓడించినప్పటినుండి శ్రీ కామరాజ్ దర్బారా సింగ్‌ను అభిత్యం చేశారని" సిండికేట్ మరొక ఆరోపణకూడా చేస్తున్నది.

శ్రీ కామరాజ్ కాంగ్రెస్ అధ్యక్షులుఅయిన పిమ్మట కాంగ్రెస్ కోశాధికారిగా శ్రీ అతుల్య ఘోష్‌ను ఎంపికచేస్తున్నారు. కానీ పార్టీ నిధికీ, ఎన్నికలకూ చాలినంత మొత్తాలను శ్రీ అతుల్య ఘోష్ సేకరించడంలో విఫలమైనారని చెప్పబడుతున్నది.

భువనేశ్వర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ కోశాధికారి పదవిని శ్రీ అతుల్య ఘోష్ అంగీకరించి నప్పటి నుండి శ్రీ కామరాజ్ రెండేండ్లిగడువు తీరిపోయాక తానే కాంగ్రెస్ అధ్యక్షుడు అవుతానని కలలుగంటూ వచ్చారు.కానీ ఆ ఆశలు ఫలించక పోవడంతో ఆయన తలక్రిందులై, ఎన్నికల నిధి ప్రచారంనిమిత్తం నిధుల సేకరణకు అసక్తి కనబడ లేదని చెప్పబడుతున్నది.

ప్రధానిపదవికి మురార్జీపోటీ?

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ రేపు సాయంత్రం ఇక్కడికి రాగానే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నూతన నాయకత్వం ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాల హడావుడి పెరగగలదని భావించబడుతున్నది.

పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నుకొనే నిమిత్తం కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సోమవారంనాడు ఇక్కడ సమావేశమౌతున్నది.

ఈ విషయమై కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ రేపు ప్రధానితోనూ, శ్రీ మురార్జీదేశాయితోనూ, ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులతోనూ ఇష్టాగోష్ఠి సంభాషణలు సాగించవచ్చునని తెలుస్తున్నది.

ఈ ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయినవారిలో శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, అతుల్య ఘోష్‌లు రేపు ఇక్కడికి రానున్నారు. ఇక మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా ఇప్పటికే ఇక్కడ తిష్ఠవేసి వున్నారు. ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని ఇప్పటికి రెండుసార్లు కలుసుకున్నారు. ఇక శ్రీ మురార్జీదేశాయితో సైతం ఆయన నేడు సమావేశం జరుపుతారని భావించారు గానీ. అది జరగలేదు. ఆయన కాంగ్రెసు అధ్యక్షుని సైతం రేపో, మాపో కలుసుకొనవచ్చు.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వ విషయంలో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ మురార్జీదేశాయి మధ్య రాజీ సాధించడానికి శ్రీ మిశ్రా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ ప్రయత్నాలు ఫలించకపోవచ్చునని భావించబడుతున్నది.

శ్రీమతి ఇందిరాగాంధీ ఈ పర్యాయం సైతం ప్రధాని కాగల సూచనలు హెచ్చుగా కనిపిస్తున్నాయి. నాయకత్వానికి ఈ దఫా సైతం శ్రీ మురార్జీ ప్రయత్నించ వచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ వై. బి. చావన్ ప్రధాని కావాలని కొన్ని వర్గాలవారు డిమాండ్ చేస్తున్నారు. శ్రీమతి ఇందిరాగాంధి ప్రధానిగా కొనసాగించాలని శ్రీ చావన్ చెప్పుతున్నారు. ఈపోటీలో రాజీ అభ్యర్థిగా శ్రీ జగజీవన్‌రాం వుండాలని కూడా మరికొంతమంది వాదిస్తున్నారు.

ఇక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ భవిష్యత్ పదకాలకు సంబంధించినంతవరకు ఆయన విషయాలన్నింటిని కాంగ్రెసు కార్యవర్గానికి పార్లమెంటరీ బోర్డు నిర్ణయానికి సరిపూర్తిగా వదలివేయగలరనీ భావించబడుతున్నది.

శ్రీ కామరాజ్ అధ్యక్షపదవికి రాజీనామా యివ్వడానికి సిద్ధంగా వున్నారనీ, అయితే కాంగ్రెస్‌పార్టికి నూతన ఎన్నికలు జరిగే వరకూ ఆయన తనపదవిని కొనసాగించాలని కార్యవర్గం కోరవచ్చునని తెలుస్తున్నది.

విరుదునగర్ నియోజకవర్గంలో తన విజయాన్ని అత్యంత తీవ్రంగా తీసుకోవలదని శ్రీయుతులు నందా. మురార్జీదేశాయ్, జగజీవన్‌రాంతోసహా అనేక మంది సీనియర్ కాంగ్రెసు నాయకులు శ్రీ కామరాజ్‌ను కోరారు. శ్రీ కామరాజ్ ఓటమి మరకహిత సోషలిస్టు వ్యవస్థ అనే కాంగ్రెస్‌పార్టీ మూల సూత్రాలకే నష్టంగా వీరు భావిస్తున్నారు.

ఈ ఎన్నికలలో ఓడిపోయిన ప్రముఖులందరూ కాంగ్రెసు సంస్థ పునరుజ్జీవనానికి పూర్తికాల వెచ్చించి పనిచేసేకార్యకర్తలుగా నియమింపబడవచ్చునని భావించబడుతున్నది;

పంజాబ్, ఉ ప్రదేశ్, బీహార్, రాజస్థాన్

కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ లేని స్థితి

ఇండిపెండెంట్లను కలుపుకొని పబ్బం గడుపుకోవాలని తాపత్రయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

కొంతమంది యిండిపెండెంట్లను కలుపుకొని పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రభుత్వం యేర్పాటుచేసే అవకాశం వుంది.

అంతేకాదు. యిందుకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు అనుమతించేదీ లేనిదీ, సోమవారం నాటిగాని తేలదు. పంజాబ్‌లో కాంగ్రెస్‌పార్టీ పూర్తి మెజారిటీ లభించలేదనే విషయం పాఠకు లెరిగిందే.

పంజాబ్ గవర్నర్ శ్రీ ధర్మవీరా యీరోజు ప్రధానమంత్రినీ, హోంమంత్రినీ కలుసుకొని రాష్ట్రంలో పరిస్థితి గురించి చర్చలు జరిపారు. పాటియాలా మహారాజా కూడా హోంమంత్రి శ్రీ చావన్‌తో సంతనాలాడారు.

రాష్ట్ర శాసనసభలో మొత్తం స్థానాలు 104, కాంగ్రెసుకు వచ్చినవి. 48 స్థానాలు అంటే పూర్తి మెజారిటీకి 5 స్థానాలు కొరత వుంది. అయితే యిండిపెండెంట్లు పెద్ద సంఖ్యలో వున్నారు. వారిలో కొందరిని కూడ గట్టుకొని మంత్రి వర్గం యేర్పాటు చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉబలాట పడుతున్నారు.

పాటియాలా మహారాజా, ఆయన్ను అనుసరించే సుమారు తొమ్మిది మంది యిండిపెండెంట్లపైన కాంగ్రెస్ నాయకత్వానికి పెద్ద ఆశలున్నవి. హోంమంత్రితో తాను యేమి మాట్లాడింది వెల్లడించడానికి సహకారాలా నిరాకరించారు. సమయం వచ్చినప్పుడు చెబుతాను'అని ఆయన పత్రికలవారితో అన్నారు.

ఉత్తర ప్రదేశ్

సాంప్రదాయకంగా కాంగ్రెస్‌కు కంచుకోటగా వుండిన ఉత్తర ప్రదేశ్‌లో నూయిదే స్థితి. కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ లేదు. 19 స్థానాల కోటు వుంది. ఇండిపెండెంట్లను లోబరచుకొని పబ్బం గడుపుకోవచ్చని రాష్ట్ర కాంగ్రెసు నాయకత్వం ఆశిస్తున్నది.

బీహార్

ఒంటరిగా పెద్ద పార్టీగావచ్చిన బీహారులో కూడా కాంగ్రెసు పరిస్థితి అస్వస్థంగానే వుంది. ఈ రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వం యేర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించవచ్చునని సమాచారం.

రాజస్థాన్ పితలాటకం

రాజస్థాన్‌లో కూడా కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ లభించలేదు అయితే నలుగురు యిండిపెండెంట్ల

రాష్ట్ర శాసనసభ ఫలితాలు

మొత్తం సీట్లు	—	287
ప్రకటించినవి	—	283

జిల్లాలు	కాంగ్రెస్	కమ్యూనిస్టు	మార్క్సిస్టు	స్వతంత్ర	జనసంఘ్	విశిష్ట	ఎస్.ఎస్.పి (ఇండిపెం)	ఇండిపెండెంట్	మొత్తం
శ్రీకాకుళం	4	—	—	10	—	—	5	—	19
విశాఖపట్నం	9	1	1	2	1	—	3	—	17
తూర్పుగోదావరి	11	2	—	—	—	1	7	—	21
పశ్చిమగోదావరి	10	—	2	—	—	—	4	—	16
కృష్ణా	13	—	—	—	—	—	4	—	17
గుంటూరు	20	—	—	3	—	—	4	—	24
నెల్లూరు	6	1	—	3	1	—	4	—	15
చిత్తూరు	9	1	—	3	—	—	2	—	15
కడప	7	—	—	1	—	—	3	—	11
అనంతపూర్	7	—	1	2	—	—	3	—	13
కర్నూలు	5	1	1	4	—	—	4	—	15
మహబూబ్‌నగర్	8	—	—	—	—	—	5	—	13
హైదరాబాద్	4	—	—	—	—	—	2	—	6
హైదరాబాద్ సిటీ	7	—	—	—	—	—	3	1	11
మెదక్	8	—	—	—	—	—	2	—	10
నిజామాబాద్	3	—	—	—	—	1	4	—	8
ఆదిలాబాద్	6	1	—	—	—	—	1	—	8
కరీంనగర్	1	1	—	—	—	—	3	—	13
వరంగల్	5	2	—	—	—	—	3	1	11
ఖమ్మం	7	—	1	—	—	—	—	—	8
నల్గొండ	8	—	3	—	—	—	1	—	12
మొత్తం	185	10	8	28	3	2	68	2	283

పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీలు

మెజారిటీ లేకపోయినా ప్రభుత్వ స్థాపనకు యత్నం

చండీఘర్, ఫిబ్రవరి 25

పంజాబ్‌లో కాంగ్రెసుపార్టీ మెజార్టీ కోల్పోయినప్పటికీ ప్రభుత్వాన్ని స్థాపించాలని ఉవ్విళ్ళూరుతున్నది.

రాష్ట్రనాయకత్వం సమాలోచనల అనంతరం ప్రభుత్వ ఏర్పాటుకే నిర్ణయించినట్లు గోవరిస్తున్నది.

కెంద్రప్రభుత్వం సంగ్ అకాలీదళ్ రాష్ట్ర శాసనసభలో 24 స్థానాలు సంపాదించి పెద్ద పార్టీగానిలిచింది. ఈ పార్టీనైతం పంజాబ్‌లో మొదటసారిగా ప్రతిపక్ష మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసేనిమిత్తం వివిధ ప్రతిపక్షాలతో సమాలోచనలు కొనసాగిస్తున్నది.

ఇకపోతే పంజాబ్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని ఎవరు చేపట్టాలనే విషయంమీద ఆ పార్టీలో తమ్ముళ్లాట బయలుదేరింది. అయినా అకాలీదళ్‌తో కలిసి మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు మాత్రం కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నది.

మొత్తం 104 మంది సభ్యులుగలపంజాబ్ శాసనసభలో కాంగ్రెస్‌పార్టీకి 48మంది సభ్యులున్నారు.

మరికొంత మంది ఇండిపెండెంట్ల వత్తాసు సంపాదించి ఎలాగైనా ఈరాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ ఇండిపెండెంట్ల వత్తాసు తీసుకొనే విషయంలో సైతం కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలున్నాయి. పాటియాలా మహారాజు లేకుండా మిగతా ఇండిపెండెంట్ల సహకారం తీసుకోవాలని ఒకవర్గం, పాటియాలా మహారాజును కాంగ్రెసులోకి తెచ్చుకోవాలని మరొకవర్గం వాదులాడుతున్నారు.

అకాలీదళ్ సభ్యులనుసైతం కాంగ్రెస్‌లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అభిజ్ఞవర్గాలవారు చెప్తారు. ఈ విషయంలో శ్రీ స్వరణ్‌సింగ్ ఏదో కొంత సాధించాడని రాష్ట్రమంత్రి శ్రీ దిల్జాన్‌సింగ్ చెప్పారు.

మద్రాసు మంత్రివర్గ యేర్పాటుకు ప్రయత్నాలు

మద్రాసు, ఫిబ్రవరి 25

మద్రాసులో శ్రీ అన్నాదురై నాయకత్వాన మంత్రివర్గాలు చెయ్యబోతున్న మంత్రి వర్గంలో 15 మంది సభ్యులుపుంగలరని తెలుస్తున్నది.

వీరిలో ఒక పార్లమెంటరీ కార్యదర్శి కూడా వుంటారు. రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయిన డి. యం. కె. పార్టీలోని పెద్దనాయకులు యీ మంత్రి వర్గంలో వుంటారని తెలుస్తున్నది. వారిలో ఎ ఆర్. కె. నెడుంజేళియన్, యం, కరుణాకర మత్తయిజగన్, యస్ వి. నటరాజన్‌లు వున్నారు.

కామరాజ్‌నుడిచిన శ్రీ పి. శ్రీనివాసన్, శ్రీపతి సత్యవాణీ ఎటులను గూడా మంత్రి వర్గంలో చేర్చుకోవచ్చునని తెలుస్తున్నది.

డి.యం.కె.లో చేరిన తమిళపార్టీ నాయకులు, యస్. వి. ఆదిత్యనాయర్, మంత్రి వర్గంలో వుంటవచ్చునని తెలుస్తున్నది.

జిల్లాలకు ప్రాతినిధ్యం

రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మంత్రి వర్గంలో, ప్రాతినిధ్యం యివ్వగానికి అన్నాదురై ఆసక్తిగా వున్నారని తెలుస్తున్నది.

రోసయాలంగారు ఎదిస్తిత తేలగలపని భావిస్తున్నారు.

మాజీ సి. యం. కె. నాయకుడు కె. కామరాజ్ నాడార్ పార్టీ అధినాయకుడు సమావేశం అవుతున్నారు.

శ్రీ అన్నాదురై ముఖ్యమంత్రి గానాడానికి

కేరళలో ప్రభుత్వ ఏర్పాటుకు 7 పక్షాల నాయకుల చర్చలు

తిరువనంతపురం, ఫిబ్రవరి 26

కేరళలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచే విషయమై చర్చలు జరిపేందుకు, గతరాత్రి ఇక్కడ ఏడు పక్షాల నాయకులు సమావేశమయ్యారు.

రేపు సాయంత్రం తమ నాయకుని ఎన్నుకొనేందుకు ఏడు ప్రతిపక్షాల నాయకులు తిరిగి సమావేశం కాగలరని, సమావేశంలో పాల్గొన్న నాయకులొకరుచెప్పారు.

ఆ తర్వాత గవర్నరును కలుసుకొని తమ నిర్ణయాన్ని తెలుపగలమని. ఆ తర్వాత తిరువనంతపురంలో బహిరంగసభ జరిపి తమనిర్ణయాన్ని ప్రజలకు వివరించడం జరుగగలదని ఆయన చెప్పారు.

గత రాత్రి జరిపిన సమావేశానికి మార్క్సిస్టు నాయకులు శ్రీయుతులు ఇ, ఎం. ఎస్, నంబూద్రిపాద్, ఎ. రామచన్; సిపిఐ, కనరన్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్, కుమారన్, ఎన్. ఇ. బలరామ్, ముస్లింలీగ్, నాయకులు మహమ్మద్ కోయా, ఎస్, ఎ. ఆర్, బి, తంగల్, ఎస్. ఎస్. పి, తరపున శ్రీయుతులు దామోదరన్‌పిళ్ళై, కె, చంద్రశేఖరన్, కుంకతొలి లాలిపార్టీ తరపున శ్రీ వెల్లింగ్టన్, కె, ఎస్, పి, తరపున శ్రీ మంజూరన్, ఆర్. ఎస్, పి, తరపునఇద్దరు ప్రతినిధులు హాజరయ్యారు.

మంత్రివర్గం ఏర్పాటును గురించి చర్చలు జరిపేందుకై రేపురాత్రి 7 పార్టీల నాయకులు సమావేశం కాగలరని సమావేశ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బీహార్‌లో కాంగ్రెసేతరప్రభుత్వ స్థాపనకు ప్రతిపక్షాల యత్నం

యస్. యస్. పి. నాయకులచే 16 అంశాలుగల ఉమ్మడికార్యక్రమంవిడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

బీహార్ రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీకి పూర్తి మెజారిటి రాలేదు.

బీహార్‌లో కాంగ్రెసేతరప్రభుత్వంఏర్పాటు చేయడానికి, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. బీహార్ ప్రతిపక్ష ఐక్య సంఘటన కన్వీనర్ - శ్రీభోలా ప్రసాద్ సింగ్ ఎం. ఎల్. సి; రాష్ట్ర యస్. యస్. పి. కార్యదర్శి శ్రీ చంద్రవర్మ 16 అంశాలు గల కనీస ఉమ్మడి కార్యక్రమాన్ని విడుదల చేశారు. వీరిద్దరు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

ఐక్య సంఘటనలో వున్న,యస్.యస్.పి. జనక్రాంతిదళ్, ఉత్కల కమ్యూనిస్టుపార్టీలు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, సోషలిస్టు యూనిటి సెంటర్, ఫార్వర్డ్‌బ్లాక్‌పార్టీల బలపరిచినకై యీ ఉమ్మడి కార్యక్రమాన్ని విడుదలచేశారు.

భూమిని రద్దు చేస్తామని, ప్రాధాన్యత పాతికఎకరాల భూమి సాగు చేయడానికి నీళ్ళు సరఫరా యిస్తామనీ, అధిక ఆహార ఉత్పత్తి కార్యక్రమానికి మౌలికసదుపాయాలను సమకూరుస్తామనీ, ధరల నూదీని అదుపులో పెడతామనీ, అవినీతిభక్షణ ఇంగ్లీషువారు రద్దు చేస్తామని ఆ ఉమ్మడి కార్యక్రమంలో తెలిపారు.

రాష్ట్ర అసెంబ్లీకి లేక కౌన్సిల్‌కు పోటీచేసే విషయమై పూర్వాగాలు చేస్తున్నారు. ఎన్నిక అయిన ఆయా సభలలో రాష్ట్ర అసెంబ్లీ, లేక, కౌన్సిల్‌కు ఎన్నికకాలేని వుంటే. శ్రీ అన్నాదురై కౌన్సిల్‌కు ఎన్నిక గావచ్చునని, లేక ఇటుపై శ్రీ జ్ఞానశేఖరం లేదా తిరుచెంగోడుకంటే శాసనసభకు పోటీ చేయవచ్చునని ఆలోచిస్తున్నారు.

ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో జనసంఘ్ ఆధిక్యత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లోని 100స్థానాలకుగాను 52 స్థానాలను జనసంఘం గెలుచుకున్నది.

కాంగ్రెస్‌పార్టీ 41 స్థానాలను గెలుచుకొని ద్వితీయ ప్రతిపక్షమైంది.

కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీ, యస్. యస్. పి., రిపబ్లికన్ పార్టీలు ఒక్కొక్క స్థానాన్ని గెలుచుకున్నవి. మరో ముగ్గురు ఇండిపెండెంట్లు గెలుపొందారు.

ఢిల్లీలోని 7 పార్లమెంటు స్థానాలకు 6, ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ (నగర సమితి)లోని 56 స్థానాలలో అనగంత మెజారిటీని జనసంఘ్ గెలుచుకున్నది.

నిజామాబాద్ ఘర్షణలలో 10 మంది మృతి

పట్టణంలో కర్ఫ్యూ విధింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఎన్నికల అనంతరం నిజామాబాద్‌లో జరిగిన ఘర్షణలలో మృతులసంఖ్య 10 కి పెరిగింది. పట్టణంలో కర్ఫ్యూ విధించారు.

ఒరిస్సాలో స్వతంత్ర-జనకాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వస్థాపనకు యత్నం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

ఒరిస్సాలో, స్వతంత్రపార్టీ, జనకాంగ్రెస్ పార్టీలు మిశ్రమ ప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నాయకత్వాన యేర్పడే మిశ్రమ మంత్రివర్గంలోని మంత్రుల శాఖల పూర్తి చేయబడుతున్నదని, స్వతంత్రపార్టీ, జనకాంగ్రెస్ సంఘటన ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒరిస్సాలో యిప్పటికి ప్రకటించిన స్థానాలనుబట్టి యీ రెండు పార్టీలకు పూర్తి మెజారిటి లభించింది.

రద్దుకాబోతున్న రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెస్‌పార్టీ ఛీఫ్‌విప్ గదాధర్‌దత్తు ఓటమి వల్ల కాంగ్రెస్ మరో పరాజయం పొందింది. 14 సంవత్సరాలుగా ఈయనశాసనసభ్యుడుగా వుంటున్నారు.

కాంగ్రెసుకు కంచుకోటగావున్న కటక్ సాదర్ నియోజకవర్గంలో ప్రస్తుత శాసనసభకు, శ్రీ లక్ష్మణ్ జనకాంగ్రెస్ చేతిలో ఓడిపోవడంవల్ల కాంగ్రెస్ మొరపరాజయం పొందింది.

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష స్థానం అలంకరిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వాహకులు శ్రీ బిజూ పట్నాయక్ చెప్పారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సత్యప్రియ మహంతి, ఉపముఖ్యమంత్రి శ్రీ చంద్రమోహన్ సింగ్‌ల రాజీనామాలను రాష్ట్ర గవర్నర్ అంగీకరించారని అధికారపూర్వకంగా తెలియచేయబడింది. ఇద్దరు మంత్రులు యీ ఎన్నికలలో ఓటమిపాలయ్యారు.

కాంగ్రెసు పార్టీకి సంబంధించిన యీ ఓటమి, ఆశ్చర్యకరమైదేమీ కాదని, బిజూ పట్నాయక్ అన్నారు.

బిజూ పాట్నాయక్ యింకా యిలా అన్నారు:

"కాంగ్రెస్ పార్టీ ఒరిస్సాలో యిప్పుడు బలహీనంగానే వుంది. కొంతమంది కాంగ్రెస్ నాయకులు యీ పార్టీతో తెగతెంపులు చేసుకొని వెళ్ళిపోయారు. దీనివల్ల యిది సంభవించింది. ఇది పూహించదగ్గదే కాదు."

పటిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిన కర్తవ్యం స్వతంత్రపార్టీ, జనకాంగ్రెస్ ఐక్యసంఘటన మీద వున్నదని. ఒరిస్సా జనకాంగ్రెస్ అధ్యక్షుడు పవిత్ర మోహన్ ప్రధాన్ అన్నారు.

రద్దు కాబోతున్న రాష్ట్రశాసనసభ్యులలోని ప్రతిపక్ష నాయకుడు, శ్రీ అర్. యన్. సింగ్‌దేవ్ యేర్పాటు చేయకోయే మిశ్రమ ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా ఉండడానికి అంగీకరించబడిందని అన్నారు.

ఒరిస్సాలో ప్రభుత్వం ఏర్పాటుపై జనకాంగ్రెస్ చర్చలు

భువనేశ్వర్, ఫిబ్రవరి 26

ఎన్నికల ఫలితాలను సమీక్షించి ఒరిస్సా రాష్ట్రంలో స్వతంత్ర,జనకాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే విషయమై చర్చలు జరిపేందుకు ఒరిస్సా జనకాంగ్రెస్ రాష్ట్ర కమిటీ రేపు ఇక్కడ సమావేశం కానున్నది.

రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన జనకాంగ్రెస్ నాయకులందరూ ఈ సమావేశానికి హాజరువగలరని జనకాంగ్రెస్ కార్యాలయం వారు చెప్పారు.

జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీల కన్వెన్షన్

మైసూరు జనతా పక్ష నాయకుని సూచన

బెంగుళూరు, ఫిబ్రవరి 25

ఎన్నికల అనంతరం భారతదేశ పరిస్థితులను పర్యాలోచించి అఖిలభారత స్థాయిలో ఒకే పార్టీగా రూపొందే నిమిత్తం ఒకే అభిప్రాయాలుగల ప్రతిపక్షపార్టీలన్నింటితో జాతీయ నడుపు జరపాలని మైసూరు జనతా పక్ష నాయకుడు శ్రీ ఎస్. చెన్నయ్య నేడిక్కడ సూచించారు.

మైసూర్ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు పోటీపడడంవల్ల అనేకసీట్లు కోల్పోవడం జరిగిందని ఆయన అన్నారు. అయితే అపారమైన ఆర్థికవనరులూ అవసరాలూ ఉన్నప్పటికీ ప్రతిపక్షం గణనీయంగా విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసిమెలిసి పనిచేస్తూ కాంగ్రెసు వ్యతిరేకంగా ఐక్యసంఘటనగా ఏర్పడాలన్నారు.

జనతాపక్షం ఒక సంవత్సరం క్రితమే ఏర్పడినప్పటికీ రాష్ట్ర శాసనసభలో 14 సీట్లు గెల్చుకొన్న విషయం పాఠకులకు విదితమే.

పాట్నాలోని ఆహారధాన్యాల ధరలు ఎన్నికల ఫలితాలు తెలిసిన వెంటనే తగ్గడం ప్రారంభించాయి. బియ్యపధరల నియ్యం ధరలు మణుకుకు 5 నుండి రు. 10 వరకు తగ్గాయి.

ముఖ్యమంత్రి పదవికి 'పోటీతప్పకపోవచ్చు'

—ఏ. సి. ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకత్వానికి పోటీ జరిగే అవకాశం లేకపోతే ముఖ్యమంత్రిని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నే డిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ తెలిపారు.

"నా సహచరులతో నేను సంప్రతించవలసి వుంది. ముఖ్యమంత్రి పదవి, నేను స్వార్థపరుడిని కాదుకదా!" అని ఆయన అన్నారు.

నెల్లూరు జిల్లాలో ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్యానిస్తూ, ధనికులకూ, మధ్యతరగతి వర్గాలకు మధ్య యీ ఎన్నికల పోరాటం జరిగింది. ఈ అసమంజసమైన పోరాటంలో మధ్యతరగతి వర్గాలు ఓడిపోయాయి" అని శ్రీ ఏ. సి. అన్నారు.

మంత్రి శ్రీ దెందు రామునాయుడు, శ్రీ జి. సి. కొండయ్య, బి. గోపాలరెడ్డి, మునగోడు, వెంకటగిరి రాజాలు, పెద్ద పెద్ద మైకాగనుల యజమానులు అంతా తమకి నాకు వ్యతిరేకంగా పనిచేశారని ఆయన అన్నారు.

పోటీలేకుండా నాయకత్వ ఎన్నికలు

జరగాలని సంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 26

కాంగ్రెసుని, దేశాన్ని కాపాడ్డం కోసం కాంగ్రెసులో ఐక్యత నెలకొల్పాలని కేంద్ర రవాణాపంత్రి శ్రీ యస్. నంజీవరెడ్డి కాంగ్రెసు వాదులకు నిన్న విజ్ఞప్తి చేశారు.

ఎన్నికలలోకాంగ్రెసుఅభ్యర్థుల పోటమిపై వ్యాఖ్యానిస్తూ నంజీవరెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. "విప్లవాంతి కారిపేపరిణామాలువస్తాయని మేం అనుకున్నా యింత పెద్ద మార్పు వస్తుందని ఎవరమూ ఊహించలేదు. ఎన్నికల ఫలితాలను, ప్రజల తీర్పును ముకుళిత హస్తాలతో మేం స్వీకరిస్తాం" అని పత్రికల వారితో ఆయన చెప్పారు.

"అంత పెద్దనాయకుడు, ప్రజా సేవలో ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన కామరాజ్ ఓటమి మరింత విస్మయం కలిగిస్తోంది"ని విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

కాంగ్రెసు వెంటనే ఐక్యమవాల్సిన అవసరం యిప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. ఐక్యత సాధించడం కోసం తన సమయాన్ని, శక్తిని వెచ్చిస్తానని అన్నారు.

కాంగ్రెసు అసమ్మతులకు రూపాయిబిలవ తగ్గింపు, ధరల పెరుగుదల కారణమా అని అడగ్గా, అందుకు చాలా కారణాలున్నాయని చెప్పారు. కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై ఆ విషయాలన్నింటినీ చర్చించేవరకు, తాను ఆ విషయాలు వేటినైన చర్చించదలచుకోలేదని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌తోసహా ప్రతిచోటా నాయకత్వంకోసం పోటీలు జరగరాదనీ, కాకపోతే కాంగ్రెసు సంస్థలో ఐక్యతను నిర్మించలేకపోతుందనీ తన వాంఛను వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభపార్టీ నాయకుడుగా ఎవరు ఎన్నుకోబడినప్పటికీ, పార్టీలోని అందరి సహకారాన్ని సంపాదించాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు చీలిపోకుండాపుండే, ఇండిపెండెంట్లు గెలుచుకున్న 68సీట్లలోను 40సీట్లనుఅధనంగా గెలుచుకుని వుండేదనిచెప్పారు.

కాంగ్రెసులో ఐక్యత సాధించడానికి ఏ పద్ధతులు సూచిస్తారని అడగ్గా, వాటిని ఇప్పుడు చర్చించ దలచుకోలేదని చెప్పారు. ఎవరూ పది సంవత్సరాల కంటె ఎక్కువ కాలం అధికారంలో వుండరాదని తాను కాంగ్రెసు అధ్యక్షుడుగా వున్నప్పుడు సూచించిన నిబంధనకే తాను యిప్పటికీ కట్టుబడి ఉంటానని అన్నారు. పది సంవత్సరాల నిబంధనకు క్రమబద్ధంగా కట్టుబడివుంటే, ఎంతో మంచి జరిగి వుండేదని అన్నారు. తర్వాత రూపొందించిన కామరాజు పథకం పది సంవత్సరాల నిబంధనను పరిలించిందనీ, ఆ నిబంధనను క్రమబద్ధంగా అమలు జరపలేదనీ చెప్పారు.

డాంగే వోట్ల వివరాలు

బొంబాయి సెంట్రల్ పార్లమెంటు నియోజకవర్గంనుండి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు శ్రీ డాంగే ఎన్నికయ్యారు.

ఓట్ల వివరాలు:

మొత్తం ఓటు:	488203
పోలయినవి:	352536
శ్రీ యస్. డాంగే (కమ్యూ)	142719
శ్రీ హరిష్ మహేంద్ర (కాం)	135714
శ్రీ పి. జె. షరప్ (స్వతం)	46361
శ్రీ యస్. యం. అమిన్ (ఇ.స)	19412
చెల్లనివి:	8131

అభరి యిద్దరు అభ్యర్థులకు డిపాజిట్లు పోయింది.

ఏ. పి. సింధే ఎన్నిక

మహారాష్ట్రలో కోపార్‌గాం నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి ఏ. పి. సింధే ఎన్నికయ్యారు.

మొత్తం ఓట్లు	4,75,165
పోలయినవి	3,13,343
ఏ. పి. సింధే (కాం)	1,38,774
ఏ. బి. కాపు (కమ్యూ)	1,23,812
యస్. చంద్రసేఖర్(ఇ.ఎస్.)	37,323
చెల్లనివి	13,434

అశోక్‌కుమార్ సేన్

కలకత్తా పశ్చిమోత్తర నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అశోక్‌కుమార్ సేన్ ఎన్నికయ్యారు.

కృష్ణమీనన్ ఓటమి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ 10 వేల ఓట్ల తేడాతో శ్రీ బార్వేపై ఓడిపోయినట్లు ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలంస్తున్నది.

మీనన్ పోటీ చేసిన తళాస్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో వోట్ల లెక్కింపు పూర్తి అయ్యింది కాని ఫలితం అధికారికంగా ప్రకటించబడలేదు

తిరిగి లెక్కింపుకై మీనన్ డిమాండ్

తాను పోటీచేసిన తళాస్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో తిరిగి ఓట్లు లెక్కింపవలసిందిగా, శ్రీ వి.కె. కృష్ణమీనన్ ఏర్పాడు చేశారని. బొంబాయి ఓటర్ల సమితి తరపున తెలియచేయ బడింది.

కొన్ని బాలెట్‌పెట్టెలు తెరచేటప్పుడు, వాటి సీళ్ళను పరిశీలించడానికి కొన్ని ప్రాంతాలలో మీనన్ పోలింగ్ ఏజెంట్లు చూడడానికి అవకాశం యివ్వలేదన్న అనుమానంతో తళాస్య బొంబాయి పార్లమెంటు నియోజకవర్గంలోని కొన్ని అసెంబ్లీస్థానాలు లెక్కింపాలని, మీనన్ రిటర్నింగ్ అధికారుకు ఏర్పాడు చేశారని యీ సమితి తెలిపింది.

శ్రీ బార్వే, మీనన్‌లు కొంతసేపు సంభాషణలు జరిపారని ఒక ప్రతినిధి చెప్పారు.

నిజాం నవాబు మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 25

హైదరాబాద్ సంస్థానం మాజీ అధిపతి 7 వ నిజాం నిన్న సగటు 1.22 గంటలవేళ తమ 81 వ యేట కన్నుమూశారు.

లోగడ రెండురోజులుగా ఆయన పరిస్థితి విషమంగానే వుండింది.

నిన్న ఆయన కొనవూపిరితో వుండగానే అధికారులు అంత్య క్రియలకోసం సర్వ సన్నాహాలు పూర్తి చేశారు.

అంతిమ గడియల్లో ఆయన వారసుడు, మనుమడు అయిన ప్రిన్స్ ముకర్రంజాహ్, అల్లుడు ఆలీపాషా, మరో చిన్న రాణుహూడుడు ఆయన చెంతనే వున్నారు.

డాక్టర్ల ఒక బృందం ఆయన మృతి చెందినట్లు ప్రకటించాక, మృత దేహాన్ని, నిజాం స్వంత భవనం ఆవరణలో ప్రత్యేకంగా అమర్చిన ఒక దాదు వేదికమీదకు తెచ్చివేస్తారు.

రాజ బంధువులు, ఉన్న అధికారులు వెళ్ళి ఆయనపట్ల తమ భక్తి శ్రద్ధాంజలుల నెల్లడించుకున్నారు.

ప్రభుత్వ శెలవు

రాష్ట్ర ప్రభుత్వం యీ రోజు ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ శెలవు ప్రకటించింది. శోక దినం పాటించాలని నిర్ణయించింది.

చరిత్ర

హైదరాబాద్ సంస్థానాన్ని పాలించిన ఆసఫ్ జాహీ వంశంలోయీయన 7వ వారు.

ఈయన ప్రపంచంలోని పెద్దధనవంతుల్లో ఒకరు. పరమపిసినిగొట్టు అనిపించేస్థాయిలో అత్యంత నిరాడంబరంగా జీవించాడు బహు భాషా కోవిదుడు. కవి, పండితుడు. బ్రిటిష్ పాలనలో వారికి అత్యంత నమ్మకమైన సంస్థానాధిపతిగా, మరో సంస్థానాధిపతి కెవ్వరికీ లేని ఉన్నత గౌరవాలను సంపాదించాడు.

తన పరిపాలనా కాలంలో సంస్థానంలో అనేక పెద్ద చెరువులు, రైల్వే, హైదరాబాదు (యిది యిప్పుడు మధ్య, దక్షిణ, నైరుతి రైల్వే మండలాల్లో భాగంగా వుంది). ఉర్దూ పరిపాలన భాషగా ఉస్మానియా విశ్వవిద్యాలయమూ నిర్మించాడు.

1947 లో బ్రిటిష్ పరిపాలన తొలగడంతో తాను సర్వ స్వతంత్రుడనని ప్రకటించుకున్నాడు. సంస్థానం భారత యూనియన్‌లో చేరాలనే ప్రతిపాదనను నిరాకరించాడు. చివరకు పోలీసు చర్య అనంతరం భారత ప్రభుత్వంతో రాజీపడి, 1956 వరకు రాజ్ ప్రముఖ్‌గా కొంతకాలం చెలామణీఅయినాడు. భారత ప్రయుక్తంగా సంస్థాన విభజనతో ఈ పదవి రద్దయింది.

భారత ప్రభుత్వం యీ నాటికి యీయనకు నాలిగో మొత్తం ఒక కోటి రూపాయల భరణం యిస్తూవుంది.

రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24

నిజాంయుకి సంతాపం తెలియజేస్తూ, రాష్ట్రపతి, ప్రధాని నేడు ఆయన మనుమడికి సంతాప సందేశాలు పంపారు.

నిజాం అంత్య క్రియలు

ప్రభుత్వోచిత లాంఛనాలతో

హైదరాబాద్, ఫిబ్రవరి 25

హైదరాబాద్ సంస్థానం మాజీ పాలకుడు నిజాం నవాబు మృత దేహాన్ని యీ రోజు ఉదయం 11 గంటలకు కింగ్ కోఠి సమీపంలోని జాఫర్ మసీదులో ఆయనతల్లి సమాధి ప్రక్కనే ఖననం చేశారు.

అంత్యక్రియలు ప్రభుత్వోచిత లాంఛనాలతో, యిస్లాం మత ఆచారాల ప్రకారం జరిపారు.

నిజాం అంతిమ యాత్ర సాగిన దారి వెంట సుమారు 5 లక్షల మంది ప్రజలు బారులు తీరి నిలబడ్డారు.

అంతకు ముందు రాష్ట్రపతి తరపున ముఖ్యమంత్రి, గవర్నర్ తరపున ఆయన అంగరక్షకులు నిజాం మృతదేహంపై పూలమాలలుంచారు.

వారసునికి రు. 28 లక్షల భరణం

నిజాం వారసునికి యిచ్చిన భారత ప్రభుత్వం లోగడ ఆయన కిస్తూవచ్చిన భరణాన్ని సాలీనా 30 లక్షలనుంచి 28 లక్షల రూపాయలకు తగ్గిస్తుంది.

నిజాం సంస్థానం భారత యూనియన్‌లో చేరినప్పుడు నవీకరిస్తూ ఒప్పందం ప్రకారమే యీ తగ్గింపు జరుగుతున్నట్లు ఢిల్లీలో అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో పార్టీల బలాబలాలు

మొత్తం స్థానాలు	184
ప్రకటించిన స్థానాలు	184
కాంగ్రెసు	89
స్వతంత్ర	49
జనసంఘ్	22
ఎస్. ఎస్. పి.	8
కమ్యూనిస్టు	1
ఇండిపెండెంట్లు	15

గుజరాత్‌లో మంత్రుల రాజీనామా

అహ్మదాబాద్, ఫిబ్రవరి 24

గుజరాత్‌లో ముగ్గురు రాష్ట్రమంత్రులు, ఇద్దరు ఉపమంత్రులు తమ రాజీనామాలను ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయికి సమర్పించారు, అయితే నూతన మంత్రివర్గం ఏర్పాటు చేసేంతవరకు వారు తమ పార్టీ కార్యక్రమాలను సాగిస్తారు.

ఈ నెల, అంటే తేదీన ప్రస్తుత అసెంబ్లీ రద్దుఅయ్యి, వచ్చేనెల ఒకటి రెండు తేదీలలో నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తారు.

ఒరిస్సా మంత్రుల రాజీనామాలు

గవర్నరుచే అంగీకారం

భువనేశ్వర్, ఫిబ్రవరి 24

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ సత్యప్రియహాన్ డిప్యూటి మంత్రి చంద్రమోహన్‌సింగ్‌లు సమర్పించిన రాజీనామాలను ఒరిస్సాగవర్నర్ అంగీకరించారు.

ఎన్నికలలో వీరిద్దరూ రాజీనామాలు సమర్పించారు.

యాగ్నిక్ విజయం

ఓట్ల వివరాలు

అహ్మదాబాద్, ఫిబ్రవరి 24

మహా గుజరాత్ జనతా పరిషత్ నాయకుడు శ్రీ ఇందులాల్ యాగ్నిక్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యస్. ఆర్. వాసవదాసు 84 వేల ఓట్ల తేడాతో ఓడించి గెలుపొందాడు.

నియోజకవర్గం: అహమ్మదాబాద్

మొత్తం ఓట్లు:	475838
పోలు

విశాలాంధ్ర

రేడియో

మంగళవారం — ఫిబ్రవరి 28

శక 1888 ★ ఫాల్గుణ : 9

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. సుప్రభాతం.(ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని; 6.40 అం.వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బకారుదరలు; 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా; 7.15 ద్వారం భావనారాయణరావు; 7.45 సంగీత శిక్షణ (బ్రాడ్‌కాస్టర్లకు); 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వేణువు; 9.00 సమాప్తి.

11.45 హై. రిలే: 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 11.43 ఉ॥ పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు: 1.00 వనితావాణి; 1.30 ఆం.వా: 1.40 హిం. వా: 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం: 6.00 ఆం: వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం; 6.30 పంటసీమలు. 7.00 తె. వా: 7.15 దీక్ష: 7.30 రేడియో వార్తాహినిని; 7.45 పిల్మ్ సంగీతం: 8.00 క్రోధన ఉత్తరాలకు. జవాబులు: 8.15 ప్రసంగం; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.45 ప్రాంతీయ సుగం సంగీత: 9.00 ఆం. వా: 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హరికథ; 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం.సుంగళత్వని; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 విజయవాడవలె; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడవలె: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 ప్రసార సమాప్తి.

1.00 వనితావాణి: 1.30 ఆం. వా: 1.40 చిత్రసంగీత: 1.50 తె. వా: 2.00 జాతావరణ సూచన, లలిత సంగీతం; 2.10 ఉ. వా. 2.20 పయోరిన్: 2.30 హైస్కూళ్ళకు; 2.50 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 విజయవాడ వలె; 6.00 ఆం. వా: 6.05 ప్రాం వా: 6.15 ప్రాం. వా. ఉర్దూ (హైద్రాబాద్ - కడపలు మాత్రమే); 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 గ్రామీణులకు: 7.00 తె. వా: 7.15 దీక్ష; 7.30 రేడియో: 7.45 విరామసంగీతం: 8.00 మీరుకోరిన పాటలు: రేడియోన్యూస్;8.40 లయవిన్యాస : 9.00 ఆం. వా; 9.15 ఉ. వా: 9.30 విజయవాడ వలె: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 జనగణమన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10 40 వరకు

39.42 మీ (3355 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

6.30 హై. ఎ. వలె: 6.45 సమాప్తి:

62.50 మీ (4800 కిలోసై)

8.00 హై ఎ. వలె: 9.00 జాతావరణ సూచన ప్రసార సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

11.45 హై. ఎ. వలె: 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 హై. ఎ వలె; 12.05 ప్రసార సమాప్తి 12.30 హై. ఎ. వలె. 2.10 గానసుధ: 2.20 హై. ఎ. వలె; 2.50 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోసై)

సాయంత్రం: 5.30 హై.ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె: 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 హై. ఎ. వలె; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం: 6.40 అం.వా: 6.45 సంగీతామృతం; 7.00 తె. వా: 7.15 సంగీత సంజని; 7.30 అహింసయిన్ కురల్; 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ తెయిదగళ్: 1.00 ఆంగ్లం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 సమాప్తి. (5.30 నుండి 6.40 వరకు 60.98 మీ. గూడా)

సాయంత్రం:5.30 ఆంగ్లం: 6.00ఆ.వా. 6.05 ప్రాంతీయ తెయిదగళ్: 6.20 వాతావరణసూచన - స్థానిక ప్రకటనలు. 6.45 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 పటుంబ నియంత్రణ: 7.25 క్రోలపరివర్తయం; 7.30 గీతమాలిక; 8.00 క్లాసియల్‌పాడల్‌గళ్; 8.30 రే. న్యూ:వాయిద్యసంగీతం: క్లారినెట్; 9.00 ఆం. వా: 9.15 వార్తలు: 9.20 విరామ సంగీతం: 10.30 ఆం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
బహిరంగ వేలం నోటీసు

కాకినాడ పారెస్టు డివిజన్‌లోని అన్ని కన్వర్షన్ వర్కింగ్ సర్కిలు కూపుల పాటలు కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసువారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని కాకినాడ (రామారావుపేట)లో యున్న వారి కార్యాలయం ఆవరణలో 6—3—1967 నాడే మధ్యాహ్నం 2 గంటలకు మొదలుకొని బహిరంగముగా వేలం వేయబడును. మరియు పోలవరం తాలుకా లీజుకు పెండ్లు జిల్లా ఫారెస్టు ఆఫీసులో స్వయముగానాని, పోస్టుద్వారానాని ది 6—3—67 ఉదయం 11 గంటల వరకు తీసుకొనబడును.

వివరములు : కాకినాడ జిల్లా ఆటవీశాఖాధికారిగారి కార్యాలయము నుండి స్వయముగా గాని, వ్రాతమూలకముగా గాని పొందవచ్చును.

(సం) సి యస్. రావ్,
జిల్లా ఆటవీ శాఖాధికారి,
కాకినాడ, ది 20.2.67.



శ్రేష్ఠమైన వస్తువు

బ్రైటెక్స్

గ్యాస్ లాంతరు, మ్యాంటల్, స్టవ్

గుర్తు చూసి కొనండి



డాజల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, కలకత్తా-1.

దక్షిణ ఇండియాకు ఏజెంట్లు :
మెస్సర్స్ : కె. రామ్‌సన్ & కో., (1916)
511, పూనమల్లీ హైరోడ్, మద్రాసు - 3.

వర్ధమానదేశాల మేధాశక్తిని దోచుకునే సామ్రాజ్యవాదులు

వర్ధమాన దేశాలలోని మేధావులను సామ్రాజ్యవాదులు తీసుకుపోయి పనిచేయించుకుంటున్న విషయమై నేడు ప్రపంచమంతటా చర్చలు జరుగుతున్నాయి. దీనివల్ల వర్ధమాన దేశాలకు చాలా హానికలుగుతోంది. ఎందుచేతనంటే నేనున్నన్నిరోజులూ నాకు తమ మేధావులను దూరపుచేయకోవాలని ఈ పిత్తుసు తప్పించడానికి తగువర్యలు తీసుకోవలసిన అవసరాన్నిగురించి. విజ్ఞానశాస్త్రాభివృద్ధికి నిపుణుల తర్ఫీదుకు సంబంధించి జరిగే అన్ని అంతర్జాతీయ సమావేశాలలోను వివరించబడింది.

నిజానికి సమస్య పెట్టుబడిదారీ దేశాలకు కొత్తదేమీ కాదు. ఆ దేశాల పరిశ్రమలు తమకు పోటీ వచ్చే దేశాలనుండి, ఒక్కొక్కప్పుడు తమలో భాగస్వాములుగావున్న దేశాలనుండే, నిపుణులను రిక్రూటుచేసి దీనికు పాల్పడుచుంటే అమెరికా అమెరికన్ సామ్రాజ్యవాదులు చాలా పేరు పొందారు.

ప్రపంచం అంతటి నుండీ నిపుణులు తమ దేశానికి రావడాన్ని అమెరికన్ అధికార వర్గాలు ప్రోత్సహిస్తున్నాయి. ఇది వారికి రెండు విధాల లాభం. మొదటిది తాము శ్రమపడకుండా నిపుణులు లభిస్తారు. రెండవది; దీనిమూలంగా తమతో పోటీ చేసే దేశాలు బలహీనపడతాయి, విదేశాలకు వెళ్ళిపోయిన మేధావుల స్థానంలో కొత్తవారిని తర్ఫీదు చేసుకోడం వ్యయప్రయాసలతో కూడినదే గాక దానికి కొంతకాలం కూడా వ్యయమవుతుంది. బ్రిటనులోనూ, అనేక ఇతర దేశాలలోనూ ఇది ఒక జాతీయ సమస్యలుగా తయారైన సంగతి అందరికీ తెలిసినదే.

ఇటీవలి కాలంలో అభివృద్ధి చెందుతున్న ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలనుండి మేధావులను, నిపుణులను దిగుమతి చేసుకోవడమనేది ప్రత్యేకించి తీవ్రమైంది, పశ్చిమ యూరపియన్ దేశాలు ఏదో విధంగా తమ ఇంజనీర్లను, విజ్ఞానశాస్త్ర పరిశోధకులను వాణిజ్యక ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వారిని నిదేశాలకు వలస పోకుండా అవగట్టుకుంటున్నారు. కాని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాలు, అమెరికన్ గుత్త పెట్టుబడిదారుల దర్యాలను ప్రతిఘటించలేకుండా వున్నాయి. మరొక వింత ఏమంటే, అమెరికా ఇతరులనుండి నిపుణులను యూరపునుంచి తర్ఫీదైన నిపుణులను దిగుమతి చేసుకుంటూ వుండేవి. ఇప్పుడు ఎక్కువగా తమ దేశాలనుండి వారిని దిగుమతి చేసుకుంటోంది. ఉదాహరణకు, రెండవ ప్రపంచ యుద్ధానంతరం పశ్చిమ జర్మనీనుంచి ఎక్కువ మంది నిపుణులను రిక్రూటు చేసుకుంది.

ఈ రోజుకి ఎంత ఎక్కువగా జరుగుతుందో తెలుపుతూ "విదేశ వ్యవహారాలు" అనే అమెరికన్ పత్రిక కొన్ని వివరాలను

వి. కుజిన్

ప్రకటించింది. ఉదాహరణకు 1951-1963 సంవత్సరాలమధ్య అర్హులైనవారు 11,200 మంది వలస పోయారు. వారిలో సగం మందికిపైగా ఉన్నత విద్యనభ్యసించినవారు 15 శాతం వ్యవహార్తలు. 33 శాతం నిపుణులైన కార్మికులు.

విదేశీయులచే నడుపబడే ఆస్పత్రులు

1964-65 సంవత్సరంలో 11 వేల మంది విదేశస్థులు అమెరికన్ ఆస్పత్రులలో పని చేశారు. వారిలో 70-80 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి వలస వచ్చినవారే అమెరికాలో ఉన్నత విద్య నభ్యసించి దానికి వచ్చే ఆసియా దేశాల విద్యార్థులలో 90 శాతం తిరిగి తమ స్వదేశాలకు చేరుకోడం లేదని అంతర్జాతీయ ఉపరిహరించింది.

ఈ విషయమై అంతర్జాతీయ చెందుతున్న దేశాల ప్రభుత్వాలు, దీనిని అంతమొందించడానికి తగిన చర్యలు తీసుకో వలసిందిగా అమెరికన్ ప్రభుత్వాన్ని కోరాయి. కాని అమెరికా అందుకు సుముఖంగా లేదు. అమెరికన్ విద్యాసాంస్కృతికశాఖ కార్యదర్శి చార్లెస్ ఫ్రాంకెల్ చేసిన ప్రకటననుబట్టి అమెరికా తన పాత విధానాన్ని కొనసాగించాలని గోరుతోందని తెలుస్తోంది. తమ ఈ దోపిడి విధానాన్ని సమర్థించుకోడానికి ఆయన ఒక సిద్ధాంతాన్ని లేవదీశారు. అదేమిటంటే, "ప్రతివ్యక్తికీ, తాను ఎక్కడ నివసించ ఏర్పరచుకుని పనిచేయాలో నిర్ణయించుకునే హక్కు వుండాలి".

తమ జాతీయ విజ్ఞాన శాస్త్రాన్ని సాంకేతిక శాస్త్రాన్ని ఇప్పుడిప్పుడే అభివృద్ధి చేసుకోవడానికి మొదలు పెట్టిన వర్ధమాన దేశాలకు ఇది తీరని హానికలుగజేస్తుంది. ఎందుచేతనంటే ఆధునిక విజ్ఞాన, సాంకేతిక శాస్త్ర విజయాల ప్రాతిపదికపైతర్ఫీదుపొందిన ప్రతిభావంతులైన తమ నిపుణులు తమ దేశాభివృద్ధికి ఉపయోగపడకుండా పోతారు. అది వారి జాతీయ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తచేస్తుంది. జాతీయ పరిశ్రమలను ఆధునిక మేనేజిమెంటు పద్ధతులపై నడపడానికి చేసే కృషిని కుంటుపడజేస్తుంది.

తారుమారు పరిస్థితి

పశ్చిమదేశాలు తమ నిపుణులను వర్ధమాన దేశాలకు సలహాదార్లుగా పంపినప్పుడు చాలా ఎక్కువ ధనాన్ని పుచ్చుకోవడంతో పరిస్థితి మరింత తీవ్రమవుతోంది. పశ్చిమదేశాలు అనుసరించే యీ విధాన ఫలితంగా కలిగే హానికరమైన పరిణామాలు, సహజంగానే వర్ధమాన దేశాల ప్రభుత్వాలకూ, సమర్థులైన విజ్ఞానశాస్త్రజ్ఞులకూ ఆందోళన కలిగిస్తున్నాయి.

వర్ధమాన దేశాలలో విజ్ఞానశాస్త్ర అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి ఆలోచించడానికి నెలకొల్పబడిన ఐక్యరాజ్య సమితి సలహా సంఘ సమావేశంలో ఈ ఆందోళన వ్యక్తపరచబడింది. పై విధాన ఫలితంగా, వర్ధమాన దేశాలకు అత్యున్నత యోగ్యతలు గల విజ్ఞానశాస్త్రజ్ఞుల సాయ కర్తవ్యాన్ని నిలుపుకోడం కష్టమై పోతోందని ఆ కమిటీ పేర్కొంది. నిపుణులను, పరిశోధకులను తయారు చేయడానికి, తమ దేశాల అభివృద్ధికి ఈ నాయకత్వం ఎంతైనా అవసరం. తమ దేశాలకు చెందిన నిపుణుల వలస పోగా ఈ వర్ధమానదేశాలు, అభివృద్ధి చెందిన దేశాల నిపుణుల సహాయాన్ని అర్థించవలసి వస్తోంది. విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించడానికి, తర్ఫీదు పొందడానికి వెళ్ళిన శాస్త్రజ్ఞులు, నిపుణులు విద్యాభ్యాసమూ, తర్ఫీదూ పూర్తి అయిన తరువాత తమ తమ మాతృదేశాలైన వర్ధమానదేశాలకు తిరిగి వెళ్ళవలసిందిగా ప్రోత్సహించాలని ఆ కమిటీ విజ్ఞప్తిచేసింది.

ఆఫ్రికా ఖండపు సాంస్కృతిక, అభివృద్ధి, భాషా సమస్యలు

మన జీవనస్థాయి, ఆఫ్రికా ఖండపు శాంతియుత పురోగమనానికీ, సంస్కృతికీ కాలహానిచేసించన్న సంగతి జగద్విదితమే. నల్ల జాతులవారి నిమ్న తను గురించీ, సాంస్కృతిక విలువలను సృష్టించడానికిగాని, ప్రపంచ నాగరికతను అభినందించడానికిగాని వారికిగల ఆశక్తతను గురించీ వలసవాదులు అనేక "సిద్ధాంతాల"ను కల్పించారు. వారి ఉద్దేశంలో ఆఫ్రికన్ సంస్కృతి "పీస్" మైనది, "అటవిక"మైనది. పాఠశాలలలోనూ, కాలేజీలలోనూ, ఆఫ్రికనులకు, తమ సంస్కృతిని తృణీకరించమని బోధించబడింది.

అందుచేత ఆఫ్రికా దేశాలను నేడు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో ఒకటి తమ ప్రజల మనస్సులలో నుండి ఈ భావాలను తొలగించడం.

బహుశా, నేటి ఆఫ్రికాలో స్పష్టంగా కనబడే లక్షణం, తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రజలలో తీవ్రమైన కోరిక జనించడమేనేమో! ఎంతకాలంగానో కాముకాంచే లక్ష్యాన్ని చేరుకోడానికి విజ్ఞానాభివృద్ధే ముఖ్యమైన సాధనమని ఆఫ్రికన్లు తెలుసుకున్నారు.

యునెస్కో లెక్కల ప్రకారం 1961 నాటికి, ఆఫ్రికా దేశాలలో బడికి పోయే వయస్సు వచ్చిన బాలబాలికలలో 16 శాతం మాత్రమే బడికిపోతున్నారు. కొన్ని ఆఫ్రికా దేశాలలో అయితే బడికిపోయే వయస్సున్నవారిలో 97 శాతం మంది కూడా బడికి పోవటంలేదు.

విద్యాబోధనను, త్వరితగతిని విస్తృతం చేయడం, దాని నాణ్యతను పెంచడం నేడు అత్యంత అవసరం. దీనిలో అనేక సమస్యలు ఎదురౌతాయి. విద్యా విధానాన్ని సంస్కరించవలసి వుంటుంది. ఎక్కువ పాఠశాలలను నెలకొల్పవలసి వుంటుంది. విద్యాబోధన పద్ధతులను, పాఠ్యగ్రంథాలను నూతన ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు తగినట్టుగా మార్చవలసి వుంటుంది.

కీలకస్థానం

పురోగమనంకోసం జరిపే మహత్తర పోరాటంలో విద్యాబోధన కీలక స్థానాన్ని ఆక్రమిస్తుందని ఎనుక వోల్టాకు చెందిన పండితుడు ఆచార్య జోసెఫ్ కి-జెర్బో చెప్పిన మాట అక్షరాలా నిజం. ఆయన యిలా రాశాడు: "ఈ సందర్భంలో ఆఫ్రికన్ విద్యాబోధన నాణ్యత ఎలా వుండాలి, ఎలాంటి విషయాలు బోధించబడాలి? పాఠ్య ప్రణాళికలు ఎలా వుండాలి అనే సమస్య ఎక్కువ విప్లవాత్మకమైన ప్రాముఖ్యతను కలిగివుంది. ఎందుచేతనంటే 1960 నాటి ఆఫ్రికన్ హౌదుని స్వరూపం 1961 లో నిర్మించబడిన విద్యాప్రణాళిక చేతనే తయారు చేయబడుతుంది. భవిష్యత్తులో ఆఫ్రికను పరిపాలించే మనిషిని రూపొందించేది నేటి విద్యా ప్రణాళికయే"

విజ్ఞానాన్ని పెంపొందించుకోడానికి గత కొంతకాలం సంవత్సరాలలోనూ ఆఫ్రికా దేశాలలో కృషి ఆరంభింపబడింది. కొత్తగా అనేక పాఠశాలలు నిర్మింపబడుతున్నాయి. ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇవ్వబడుతోంది. కొత్త పాఠ్యగ్రంథాలు తయారు చేయబడుతున్నాయి నిరక్షరాస్యతా నిర్మూలన కార్యక్రమాలు దేశవ్యాపింగా అనులు జరుపబడుతున్నాయి. ప్రత్యేక వయోజన విద్యాకార్యక్రమాలు కూడా అమలు జరుపబడుతున్నాయి.

భాషా సమస్య

జాతీయసాంస్కృతికి పురోగమనంలో అత్యంత క్లిష్టమైన సమస్యలలో ఒకటి భాషా సమస్య. ఆఫ్రికాలో భాషల పరిస్థితి ఎంతో సంక్లిష్టమైనదిగా వుంది అక్కడ అనేక రకాల భాషలున్నాయే. ఏవి ఎన్నో లెక్కపెట్టడం పండితులకు కూడా సాధ్యంకాదు. వాటిలో

రోసా ఇస్కగిలోవా

చాలా భాషలకు లిపిలేదు. ఎక్కువ భాగం వాగ్రూప భాషలుగానే వున్నాయి. ఈ భాషా సమస్యలపై చాలా చర్చలు జరుగుతున్నాయి. రాజకీయ నాయకులదృష్టిని జాతీయ మేధావుల దృష్టిని ఆకర్షిస్తుంది. దానిపై రకరకాల అభిప్రాయాలున్నాయి.

కొంతమంది మాతృభాషలను ప్రోత్సహించాలంటున్నారు. మరికొందరు ఏ ఒక్క బలోపేత భాషను జాతీయ భాషగా చేసుకోవాలని వాదిస్తున్నారు.

దేశీయ భాషలే కావాలని కోరేవారు అందులో ఏ భాషను అధికార భాషగా చేయాలనే విషయమై ఒక అభిప్రాయానికి రాలేకపోతున్నారు. ఏ భాషను అధికృత ఇవ్వాలి? అన్ని భాషలను అభివృద్ధిచేయడం, అన్నిటికీ లిపిని సమకూర్చడం, అన్ని భాషలలోనూ పాఠ్యగ్రంథాలు, ఇతర గ్రంథాలు, పత్రికలు మొదలైనవాటిని ప్రచురించడం మంచిదికాదా?

ఒంటెత్తు ధోరణుల భయం

ఏదేశపు ఎన్నిక అనుకోవాలనేది ఆఫ్రికా దేశాలే నిర్ణయించుకోవలసిన విషయం ఆ ఎన్నిక అయా దేశాలలోని భాషా సమస్యను బట్టి, సాంఘిక, ఆర్థిక పరిస్థితులను బట్టి జరగాలి. కాని అందులో ఒక ముఖ్య విషయం మాత్రం వుంది.

ఆఫ్రికా దేశాలలో మాటాడబడే అన్ని స్థానిక భాషలనూ కనుక అభివృద్ధిచేయడానికి పూనుకుంటే దాని మూలంగా ఒంటెత్తు ధోరణులు ఎక్కువ కావచ్చు. వివిధ తెగల మధ్యనుంచే సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడవచ్చు. అందుచేత స్థానిక మాతృభాషలను అభివృద్ధి చేయవలసినవనరాన్ని గుర్తిస్తూనే ఆఫ్రికా దేశాల ప్రభుత్వాలు భాషా సమస్యను గురించి అత్యంత జాగ్రత్తగా పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం నైజీరియాలో నెలకొల్పబడిన ప్రత్యేక సంఘం ఉత్తర నైజీరియాను హౌసా భాషను అధికార భాషగా ప్రకటించడానికి గల అవకాశాన్ని గురించి పరిశీలించింది. మనలో ఉత్తర మండలంలో భాషా సమస్యను గురించి పరిశీలనలు జరపడానికి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేయబడింది, ఆ మండలంలో ఏ భాషను ప్రామాణిక భాషగా నిర్ణయించాలి అనేది ప్రత్యేకించి క్లిష్టమైన సమస్య.

అనేక ఆఫ్రికా దేశాలు కొన్ని భావాలకు కొత్త లిపిని రూపొందించడం కోసం, వివిధ ప్రాదేశికభాషల ప్రామాణిక అక్షరగుణితాన్ని తయారుచేయడానికి ప్రయత్నిస్తున్నాయి.

అక్షరమాలల సృష్టి

నైజీరియాలోని, నైగర్‌లోని హౌసా భాషయొక్క అక్షర మాలలో తేడాలున్నందువల్ల రెండింటికీ ఒకే అక్షరమాలను రూపొందించడానికి గల అవకాశాలను గురించి పరిశీలించబడింది. గినియాలో నెలకొల్పబడిన ప్రత్యేక కమిటీ, ఆ రిపబ్లిక్‌లో నేడు వాడుకలోనున్న అత్యంత ముఖ్యమైన భాషల అక్షరమాలను అభివృద్ధి చేసింది. మాలి రిపబ్లిక్, అక్కడ ఎక్కువ వ్యాప్తిలోనున్న బంబర భాషను అక్షరమాలను తయారు చేయడానికి కృషి నల్పుతోంది.

భాషాపండితుల, పండితుల కృషి ఫలితంగా పశ్చిమ ఆఫ్రికన్ భాషలైన బంబర, మలింకె సంఘె, తమషేకో, హౌసా, ఫుల్సె, కనురి మొదలైన భాషలకు కొత్త అక్షరమాలను తయారు చేయబడ్డాయి ఈ కృషిలో సోవియట్ పరిశోధకులు కూడా సహాయం చేశారు.

1964 లో ఉగాండా, నైగర్, నైజీరియా దేశాలలో ఆఫ్రికన్ భాషలు వుపయోగించి నిరక్షరాస్యతను నిర్మూలించడానికిగల అవకాశాలను గురించి పరిశీలించడానికి యునెస్కో ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించింది. అందులో నేనుకూడా ఒకసభ్యుడుగావున్నాను

నిరక్షరాస్యతా నిర్మూలన

1961 లో అడిస్ అబాబా నగరంలో జరిగిన ఆఫ్రికాదేశాలలో విద్యావ్యాప్తి మహాసభలోనూ, 1964 లో అబిజాన్ నగరంలో జరిగిన ప్రాంతీయ నిరక్షరాస్యతా నిర్మూలన మహాసభలోనూ, అదేవాట జరిగిన ఆఫ్రికా దేశాల విద్యా మంత్రుల సమావేశం మొదలైనవాటిలోనూ, ఆఫ్రికా దేశాలలో నిరక్షరాస్యతా నిర్మూలనకు ఆఫ్రికా భాషలను ఉపయోగించే సమస్యపై చర్చలు జరిగాయి. పై మహాసభలన్నీ కూడా, వాతావరణంలో ఆఫ్రికన్ భాషలే బోధింపబడాలని, పరిమాణ విద్యా ప్రచారోద్యమాలలో ఆఫ్రికన్ భాషలే ఉపయోగించ వలసిన అవసరాన్ని గురించే గట్టిగా సిఫారసు చేశాయి.

చాలా ఆఫ్రికాదేశాలలో ఈభాషా సమస్య ఎంతో చిక్కులతో కూడినదిగా ఉండడం మూలంగానూ, దీనివల్ల వివిధ తెగల ప్రజల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశంవుండడం మూలంగానూ, భాషా సమస్యను పరిష్కరించడంలో గొప్ప విజ్ఞానాన్ని ప్రదర్శించవలసివుంటుంది. ఒక విషయం మాత్రం స్పష్టం. ఆఫ్రికన్ భాషనే అక్కడ జాతీయ భాషగా వుండాలి. మధ్య ఆఫ్రికా రిపబ్లిక్ విద్యాశాఖామంత్రి అయిన కామురెర్ గురెట్ చెప్పినట్లు జాతీయ భాషను అభివృద్ధిచేయడం వలన జాతీయ సంస్కృతి అభివృద్ధిచెందదు.

ప్రాచీన జానపద కళా సంపదను సేకరించే యువజన క్లబ్‌లు

యువకులలోనూ, విద్యార్థులలోనూ పెల్లుబికే శక్తిని అనేక సృజనాత్మక కార్యకలాపాలలో వినియోగించవచ్చు. అలాంటి ఆశయంతో పనిచేసే ఒక యువజన క్లబ్‌ను గురించి ఈ వ్యాసం వివరిస్తుంది.

మొకసారి మాస్కోలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో జరిగిన విందులో ఒకరు విద్యార్థి సంప్రదాయాలను గురించి ప్రస్తావించారు. అడేమిటంటే విద్యార్థులు వినోద యాత్రలు జరిపినప్పుడు జానపద గేయాలను, వాటి బాణీలను జానపద గాథలను సేకరించడం ప్రాచీన శిల్పులు జానపద చిత్ర

మిఖాయిల్ వ్లాదిమిరోవ్

(లోవాస్తీ వార్తా సంస్థ విలేకరి)

కారులు చిత్రించిన కళా సంపదను ప్రోగు చేయడం. "ఈ సత్సంప్రదాయాన్ని ఎందుకు పునరుద్ధరించ కూడదు?" అని విద్యార్థులు ఆలోచించారు.

ఉత్సాహవంతులైన కొందరు యీ విషయంలో ముందుకువచ్చి, తమ సెలవు దినాలలో ప్రాచీన రష్యన్ నగరాలను గ్రామాలను సందర్శించాలని నిశ్చయించుకున్నారు. ఆ పర్యటనలు ముగించివచ్చిన తరువాత వారు వివిధ కాలేజీలలో విద్యార్థుల సమావేశాలను జరిపి తాము చూసివచ్చిన వింతలు విశేషాలు గురించి వారికి చెప్పారు. దానిపై కొందరు విద్యార్థులకు, తమదేశ చరిత్రలో వివరాలు తెలియకుండాపుండిపోయిన భాగాలను గురించి పరిశోధనలు జరపాలనే భావం కలిగింది. నిజంగా ఇదివారి ఆసక్తిదాయకమైన పని.

కాల గర్భంలో మరుగునపడిపోయిన కళా సంపదను వెలికి తీయడంకోసం, తమ మాతృదేశంకోసం అనేక యువ బృందాలలో ప్రాణాలను అర్పించిన అజ్ఞాతవీరుల చరిత్రలను సేకరించి ప్రజల హృదయాలలో వారు తిరిగి జీవించేట్లు చేయడంకోసం విద్యార్థులు ఉవ్విళ్ళూరారు. అందుకోసం వారు "మదర్‌లాండ్ క్లబ్బు" అని పేరుతో ఒక క్లబ్‌ను నెలకొల్పారు. ప్రాచీన చరిత్రకు సంస్కృతికి సంబంధించిన సమాచారాన్ని, చిహ్నాలను సేకరించి, వాటిని గురించి పరిశోధన జరపవలసిన విద్యార్థులందరూ ఆ క్లబ్‌లో సభ్యులుగా చేరుతారు.

మాస్కోనా నదీతీరానగల ఒక 17 వ శతాబ్దపు భవనంలో ఈ "మదర్‌లాండ్ క్లబ్" కార్యాలయం ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం ఈ కార్యాలయం నాలుగు గదులను ఆక్రమిస్తోంది. త్వరలోనే వారు ఒక స్వంత మ్యూజియమ్‌ను నిర్మించుకోవాలని ఆలోచిస్తున్నారు. ఆ క్లబ్‌లో సభ్యులుగా చేరిన వారిలో అత్యధిక సంఖ్యాకులు కాలేజీ విద్యార్థులు, స్నేవలెస్ట్ సెకండరీ పాఠశాల విద్యార్థులు, మాస్కోలోని పారిశ్రామిక సంస్థలలో పని చేసే యువతీయువకులు.

ఈ క్లబ్‌లో శిల్పానికి సాహిత్యానికి, చరిత్రకు, లలితకళలకు, సంగీతానికి వేరు వేరు విభాగాలున్నాయి, రచయితలు, చిత్రకారులు, ఇంజనీర్లుకూడా ఈ క్లబ్‌కార్యకలాపాలలో పాల్గొంటున్నారు.

ఈ "మదర్‌లాండ్ క్లబ్"లో చాలా ఆసక్తిదాయకమైన, ఉపయోగకరమైన పనులు జరుగుతున్నాయి. ఉదాహరణకు సాహిత్య విభాగ సభ్యులు వోలొగ్డా మండలానికి వెళ్ళి అనేక జానపద గేయాలను, రష్యన్ జానపద కథలను సేకరించుకు వచ్చారు. వాటిని ప్రచురించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. చారిత్రక విభాగ సభ్యులు, మాస్కో సరిహద్దులలోవున్న ఏడు సైనిక జనన భూములను పరిశీలించి పాసిస్టు దురాక్రమణదారులనుండి మాస్కో నగరాన్ని రక్షించడంకోసం ప్రాణాలర్పించిన రెడార్మీ సైనికుల సమాధులపై వారి వారి పేర్లుగల రాళ్ళను నెలకొల్పారు.

లలిత కళల విభాగ సభ్యులు ప్రాచీన రష్యన్ వర్ణచిత్రాలపై ప్రసంగాలు చేశారు ప్రాచీన చిత్రకారుల క్లబ్ సభ్యులు చిత్రించిన వర్ణ చిత్రాల ప్రదర్శనను ఒక దానిని ఏర్పాటు చేశారు. సంగీత విభాగ సభ్యులు 18 వ శతాబ్దానికి చెందిన అజ్ఞాత స్వరకేళన కర్తలను గురించి ప్రసంగాలు ఏర్పాటు చేశారు. ప్రాచీన రష్యన్ బృందగానకళ చాలమంది యువక సంగీత ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది.

నొవొగొరోడ్, లెనిన్‌గ్రాడ్, అర్కేంజెల్‌స్క్ నగరాలలోనూ, యుక్రెయిన్ లోనూ కూడా ఇలాంటి క్లబ్‌లే ఏర్పాటాయి.

ఢిల్లీకి కామరాజ్ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్ నేడు మద్రాసు నుండి న్యూఢిల్లీ వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో ప్రధాన మంత్రి, హోం మంత్రి, ప్రణాళికా మంత్రి, ఆహార మంత్రి, నందాలు కలుసుకున్నారు.


నిజమైన
"అనిత" ఎవరు?
WHO WAS THE REAL ANITA
రాజ్‌ఖోస్లా సమర్పించు
గొప్పదనస్సు పలికేధక చిత్రం
అనిత
ఈస్ట్‌మన్‌కలర్